

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 సంచిక : 31 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 30-01-2026 పేజీలు :12 వెల :03/-


**రోహిత్, కోహ్లీల ఎఫెక్ట్... మారనున్న నిబంధనలు!**




## రాజధానిలో న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ

**● 200 మందికిపైగా ఉద్యోగావకాశాలు.. సీఆర్‌డీఏతో ఎంవోయూ**

గుంటూరు, జనవరి 28 పల్లె వెలుగు

రాజధాని అమరావతిలో ప్రాంతీయ కార్యాలయ ఏర్పాటుకు ది న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ముందుకొచ్చింది. ఉద్దండరాయునిపాలెం, వెలగపూడి పరిధిలో రూ.100 కోట్ల వ్యవయంతో ఈ కార్యాలయాన్ని నిర్మించనుంది. ఈ మేరకు కంపెనీ చీఫ్ రీజినల్ మేనేజర్ వి.రాజా, సీఆర్‌డీఏ అధికారుల మధ్య బుధవారం ఒప్పందం కుదిరింది. అమరావతిలో టెక్నికల్, ఫైనాన్స్, మార్కెటింగ్, అడ్మినిస్ట్రేషన్ వంటి విభాగాల్లో 200 నుంచి 225 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అలాగే ఆధునిక అవసరాలకు అనుగుణంగా కొత్త ఇన్సూరెన్స్ ఉత్పత్తుల అభివృద్ధికి ఏఐ స్పెషలిస్ట్ అధికారులను కూడా నియమించనున్నామని చెప్పారు. గ్రామీణ, పట్టణ, కార్పొరేట్ రంగాలతో పాటు సాధారణ ప్రజలకు అవసరమైన అన్ని రకాల నాన్ లైఫ్ ఇన్సూరెన్స్ సేవలను అమరావతి ప్రాంతీయ కార్యాలయం ద్వారా అందిస్తామని పేర్కొన్నారు.

# వచ్చే ఏడాదికి బెంగళూరు -విజయవాడ ఎకనామిక్ కారిడార్

**◆ రవాణా వ్యయం తగ్గేలా రహదారి ప్రాజెక్టులు**

**◆ సమీక్షలో సిఎం చంద్రబాబు**

అమరావతి బ్యూరో పల్లె వెలుగు:



రాష్ట్రంలో చేపట్టిన రూ.1.40 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులను 2029 నాటికి పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాజధాని అమరావతిని అనుసంధానించే బెంగళూరు-కడప-విజయవాడ ఎకనామిక్ కారిడార్ పనులు 2027 నాటికి పూర్తి చేయాలన్నారు. ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారి ప్రాజెక్టులపై ఆయన గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రాల నుంచి కూడా సరుకు రావాణా చేసేలా హింటర్ ల్యాండ్‌ను కనెక్ట్ చేసేలా రోడ్లు నిర్మించాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టులను పూర్తి చేసే విషయంలో దేశంలోనే రాష్ట్రం బెంచ్ మార్క్‌గా ఉండాలన్నారు. ప్రస్తుతం రెండు లైన్లుగా ఉన్న జాతీయ రహదారులను 4 లైన్లు, 6 లైన్లుగా మార్చేందుకు ప్రణాళికలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం రూ.42,194 కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు పురోగతిలో ఉన్నాయని, వచ్చే ఏడాది డిసెంబరు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఖరగ్‌పూర్-అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేకు త్వరలోనే డిపిఆర్‌లు సిద్ధం చేయాలన్నారు.

## అభ్యర్థుల్లో గుబులు




పల్లె వెలుగు:

మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్ ప్రక్రియ ప్రధాన రాజకీయ పక్షాలు, ఆశావహులను, అధికారుల్లో టెన్షన్ పట్టిస్తోంది. నోటిఫికేషన్ ఘట్టం నుంచి పోలింగ్ ప్రక్రియ వరకు యుద్ధ ప్రాతిపదికన చేస్తున్న తీరుతో ప్రత్యేక వాతావరణం నెలకొంది. నామినేషన్ల దాఖలుకు ఇంకా ఒక్క రోజు సమయం మాత్రమే ఉంది. దీంతో జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి మున్సిపాలిటీల్లో టికెట్ల కేటాయింపు కోసం ప్రధాన పార్టీలు హడావుడి పడుతున్నాయి. కీలక నాయకులతో పాటు ద్వితీయ, శ్రేణి నాయకులు, కార్యకర్తలు గందర గోళానికి గురవుతున్నారు. మరోవైపు టికెట్ల ఆశావహులు నానా హైరానా పడుతున్నారు. అయితే ఎన్నికల ఖర్చు మాత్రం తగ్గుతుందని కొందరు అభ్యర్థులు ఒకింత ఆనందం వ్యక్తం చేస్తున్నారు.(మున్సిపల్ అభ్యర్థుల ఎంపికపై ప్రధాన రాజకీయ పక్షాలు మల్ల గుల్లాలు పడుతున్నాయి. నామినేషన్ల స్వీకరణ గడువు ముగుస్తుండడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు అభ్యర్థుల ఎంపికను పూర్తి చేయడానికి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నాయి. గెలుపు గుర్రాలను రంగంలోకి దించాలన్న ఉద్దేశంతో పార్టీలన్నీ ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. జిల్లాలోని మెట్‌పల్లి, రాయికల్ మున్సిపల్ చైర్మన్ స్థానాలను మాత్రమే జనరల్‌కు కేటాయించడంతో ఆశావహుల సంఖ్య అధికంగా ఉంది. కోరుట్ల, జగిత్యాల, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ పదవులు మహిళలకు కేటాయించడంతో పార్టీ నేతలు తమ సతీమణులను, బంధువులను పోటీ చేయించడానికి ప్రయత్నిస్తున్నారు. మున్సిపల్ పీఠాలపై జెండా ఎగురవేయాలని ప్రధాన రాజకీయ పక్షాలకు చెందిన నేతలు ఒకరిని మించి ఒకరు ఎత్తులు, పై ఎత్తులు వేస్తున్నారు. దీంతో మున్సిపల్ రాజకీయం మరింత వేడెక్కింది.



## శ్రీవారి క్షేత్రానికి ఫస్ట్ ర్యాంక్

**రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల సేవలపై ప్రభుత్వం సర్వే**

ద్వారకా తిరుమల,జనవరి29 పల్లె వెలుగు

రాష్ట్రంలోని ఆలయాలకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించడంపై ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా చేపట్టిన తాజా ప్రజాభిప్రాయ సర్వేలో ద్వారకా తిరుమల శ్రీవారి ఆలయం ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ముఖ్యంగా ఆలయ పరిశుభ్రతపై వచ్చిన మంచి ర్యాంక్ కారణంగా మొదటి స్థానానికి ఎగబాకింది. దైవదర్శనం కోసం వచ్చిన భక్తులకు దేవతామూర్తుల దర్శనంతో పాటు, మౌలిక సదుపాయాలు కల్పించడం తప్పనిసరి. దీనిలో భాగంగా ఆలయంలో తాగునీరు, మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన రుచితో ప్రసాదం వంటివి అందించడం అక్కడి అధికారుల కనీస బాధ్యత, అటు ప్రభుత్వంతోపాటు ఇటు ఆలయ ఉన్నతాధికారులు సైతం దృష్టి సారించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు- కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వనున్న సిట్

**➡ తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు పుట్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు**

**➡ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు నోటీసులు జారీ**

పల్లె వెలుగు



ఎర్రవెల్లి ఫాంహౌస్ లో ఉన్న కేసీఆర్ కు సిట్ అధికారులు నోటీసులు అందించబోతున్నారు. కాసేపటి క్రితం ఫాంహౌస్ కు సిట్ అధికారులు బయలుదేరారు. సిట్ ముందు విచారణకు హాజరుకావాలని కేసీఆర్ కు నోటీసుల్లో పేర్కొన్నట్టు సమాచారం. ఇప్పటికే ఈ కేసులో కేటీఆర్, హరీశ్ రావు, సంతోష్ రావు లు సిట్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే.

# అమెరికా 'కలలు కల్లోలం'

**● హెచ్-1బీ వీసా నియామకాలు ఆపేయండి**

**● ప్రభుత్వ వర్సిటీలు, సంస్థలకు టెక్సాస్ గవర్నర్ ఆదేశం**

**● వీసా కార్యక్రమాన్ని ఉపయోగించుకుంటూ అమెరికన్ల ఉద్యోగావకాశాలను దెబ్బ తీస్తున్నారన్న విమర్శలు**

పల్లె వెలుగు




వచ్చే సంవత్సరం వరకూ హెచ్-1బీ వీసా నియామ కాలను నిలిపివేయాలని అమెరికాలోని టెక్సాస్ రాష్ట్ర గవర్నర్ గ్రెగ్ అబ్బాట్ యూనివర్సిటీలు, ప్రభుత్వ ఏజెన్సీలకు ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక నైపుణ్యం కలిగిన విదేశీ ఉద్యోగులను నియమించుకోవడానికి యాజమాన్యాలు హెచ్-1బీ వీసా పిటిషన్లను ఉపయోగించుకుంటాయి. టెక్సాస్ రాష్ట్రంలో వేలాది మంది హెచ్-1బీ వీసాదారులు నివసిస్తున్నారు. వీసా కార్యక్రమాన్ని ప్రక్షాళన చేయాలని డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు గవర్నర్ ఈ ఆదేశాలు జారీ చేశారు. తక్కువ వేతనాలతో పనిచేసేందుకు అంగీకరించే విదేశీ ఉద్యోగులు ఈ వస్తున్నాయి.



## నామినేషన్‌ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 29:

గురువారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన నామినేషన్‌ల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించి నామినేషన్‌ల ప్రక్రియ తీరును పరిశీలించారు. మున్సిపల్ ఎన్ని కల్లో భాగంగా నామినేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్‌దీపక్ పేర్కొన్నారు.

## తెలుగు సాహిత్యానికి వన్నె తెచ్చిన వేటూరి

పల్లె వెలుగు




తెలుగు సాహిత్యానికి, తెలు గు పాటకు వన్నె తెచ్చిన వ్యక్తిగా వే టూరి చిరస్థాయిలో నిలిచిపోతారని... వేటూరి కలానికి అన్ని వైపులా పదునుండేదని ప్రముఖ తెలుగు సినీ గేయ రచయిత కాసర్ల శ్యామ్ అన్నారు. గురువారం కాకినాడ జిల్లా తుని చిట్టూరి మెట్రో ప్రాంగణంలో వేటూరి సాహితి పీఠం, శ్రీప్రకాష్ కల్చరల్ అసో సియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేటూరి జయంతి వేడుకల్లో ఈ ఏడాది పంచమదశ (15వ) వేటూరి కవితా పురస్కారాన్ని కాసర్ల శ్యామ్ అందుకున్నారు.

## పార్టీ వాయిస్ వినిపించండి

పల్లె వెలుగు

జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ విశాఖ జిల్లా పర్యటనలో ఉండగానే ఆ పార్టీ ఎమ్మెల్యేలకు పార్టీ పెద్దలు కొద్దిసేపు క్లాస్ తీసుకున్నారు. వాస్తవానికి గురువారం ఉదయం పార్టీ అధినేతే వర్చువల్ సమావేశంలో ఎమ్మెల్యేలతో మాట్లాడతారని, అంతా అందుబాటులో ఉండాలని సూచించారు. కమిటీ అధ్యక్షుడు, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్, పార్టీ కార్యాలయ వ్యవహారాలు చూసే ఎమ్మెల్సీ హరిప్రసాద్‌లు ఆడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎమ్మెల్యేలతో మాట్లాడారు.

## పోరుమామిళ్ల ఉప మార్కెట్ యార్డ్ త్వరలో పూర్తి

## రైతు బజార్ ఏర్పాటుపె

## _ పరిశీలన



-వ్యవసాయ ఉప మార్కెటింగ్ సంచాలకురాలు లావణ్య

బద్వేల్ జనవరి 29 (పల్లె వెలుగు)

కడపలో వ్యవసాయ ఉప మార్కెటింగ్ సంచాలకురాలు లావణ్య ను బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోరుమామిళ్లలో నిర్మాణంలో ఉన్న ఉప మార్కెట్ యార్డ్‌ను త్వరగా పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. దీనికి లావణ్య సానుకూలంగా స్పందిస్తూ, పనులు వేగవంతం చేసి ఉప మార్కెట్ యార్డ్‌ను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే పోరుమామిళ్ల కేంద్రంగా రైతు బజార్ ఏర్పాటు చేసే అవకాశాలపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని కూడా సుప్రజ విజ్ఞప్తి చేశారు. రైతులకు నేరుగా మార్కెటింగ్ సదుపాయం కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని లావణ్య పేర్కొన్నారు. ఈ సమావేశంతో పోరుమామిళ్ల ప్రాంత రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

# గ్రూప్ 2 లో ఆణిముత్యం ల మెరిసిన లింగుట్ల నేహా

### -ఏ ఎస్ ఓగ,విజయం సాధించిన నేహా కుపలువురి అభినందనలు

దొర్నిపాడు జనవరి 29 పల్లె వెలుగు న్యూస్



నంద్యాలజిల్లాదొర్నిపాడు మండలం. చాకరాజు వేముల. గ్రామానికి చెందిన లింగుట్ల నేహా గ్రూప్ 2.లో. ఆణిముత్యంలా మెరిసిూూూ గ విజయం సాధించడం పట్ల కుటుంబ సభ్యులు ,బంధువులు,పలువురు అభినందనలు తెలిపారు, లింగుట్ల నేహా విజయమే పరమావధిగా శ్రమించి గ్రూప్ 2లో ప్రతిభ చాటిరాత్రింబవళ్లు కృషిచేసి బుధవారం వెలువడిన ఫలితాల్లో ఏ ఎస్ ఓ గవిజయం సాధించారు నేహా విజయంతో వారి కుటుంబాల్లో ఆనందం వెల్లి విరిసిందివిజయం, విజయం సాధించడం పట్లనేహాను తల్లి తండ్రులు. రమణయ్య,జయ ప్రద లు అభినందించారు,నేహా మాట్లాడుతూ. తననుఇస్తాయికి చేర్చిన. తల్లి తండ్రులకు ఎల్లప్పుడూ కృతజ్ఞతగఉంటాను అన్నారు,టీడీపీసీనియర్. నాయకుడు న్యాయవాది. కాకర్ల రమేష్ చౌదరి. కాకర్ల శ్రీనివాస చౌదరి లు మాట్లాడుతూ .చాకరాజు వేముల గ్రామానికిచెందినమా బావ లింగుట్ల రమణయ్య కూతురు తమ మేన కోడలు ఐన లింగుట్ల నేహా విజయం సాధించడం పట్ల. నెహకు అభినందనలు తెలిపారు. భవిషత్ లో సివిల్స్ లో మంచి ర్యాంక్ సాధించి. ఐఏఎస్. గా చూడాలన్నది మా ఆకాంక్ష అన్నారు.కేసీ డిస్టబుటరీ. ఉపాధ్యక్షుడు నాయుడు.అరుణ దంపతులు మాట్లాడతు నేహావిజయం సాధించడం పట్ల చిన్నమ్మ. బాబాయ్.లు గచాలా ఆనందంగా. గర్వంగా ఉంది అన్నారు, నేహా తల్లిదండ్రులు మాట్లాడుతూ..ఉన్నతవిద్య డాక్టర్గదీణూ. తిరుపతి లో పూర్తి చేసింది అన్నారు. రమణయ్య బాల్య మిత్రుల దంపతులుగంగవరం కృష్ణ రెడ్డి. రాధికలు మాట్లాడుతూ .ఈరోజు భీష్మ ఏకాదశిశుభదినం అన్నారు. ఈ శుభదినం రోజు.. తమ కూతురు సమానమైననేహా విజయం పట్ల తమకు చాలా ఆనందంగా ఉంది అంటూ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో.కాకర్ల జయవర్ధన్, లింగిట్ల రాజేష్. రఘురామ్, మోహన్రావ్ ,శ్రీను. జకూర్ పాల్గొన్నారు.



# ప్రయాణాల్లో మహిళలు అప్రమత్తంగా ఉండాలి -కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ప్రయాణాల సమయంలో మహిళలు ధరించే బంగారు ఆభరణాలపై కేటుగాళ్ల కన్ను పడే అవకాశం ఉందని, మహిళా ప్రయాణికులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సూచించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, నేరాల నివారణకు ప్రజల సహకారం కోరారు. రద్దీని అదునుగా చేసుకునే ముఠాలు. ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం నేపథ్యంలో బస్టాండ్లు, బస్సుల్లో రద్దీ పెరిగిందని ఎస్పీ పేర్కొన్నారు. "సీట్ల కోసం మహిళలు హడావుడి పడే క్రమంలో, తోపులాటలను అదునుగా తీసుకుని దొంగలు ఆభరణాలను తస్కరిస్తున్నారు. కేటుగాళ్లు కూడా ప్రయాణికుల్లాగే టికెట్లు కొనుగోలు చేసి, మీ వెంటే ఉంటూ అదను చూసి బ్యాగులు కోయడం లేదా మెడలోని గొలుసులు లాగేయడం వంటివి చేస్తారు" అని ఆయన హెచ్చరించారు. మహిళలకు ఎస్పీ కీలక సూచనలు: చోరీల బారిన పడకుండా ఉండేందుకు



ప్రతి మహిళా ప్రయాణికురాలు ఈ క్రింది జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు: ఆభరణాల నియంత్రణ: ప్రయాణ సమయంలో వీలైనంత వరకు బంగారు ఆభరణాలను ధరించకపోవడం ఉత్తమం. పరిచయాల పట్ల జాగ్రత్త: అపరిచితులు ఎంత మర్యాదగా మాట్లాడినా నమ్మవద్దు. వారు ఇచ్చే బిస్కెట్లు, చాక్లెట్లు వంటి తినుబండారాలను అస్సలు తీసుకోవద్దు. లగేజీ భద్రత: "కాసేపు బ్యాగు చూస్తూ ఉండండి" అని అపరిచితులకు అప్పగించి ఎక్కడికీ వెళ్లకూడదు. కిటికీ సీట్ల వద్ద అప్రమత్తత: బస్సు లేదా రైలు ప్రయాణాల్లో కిటికీ పక్కన కూర్చున్నప్పుడు




మెడలోని ఆభరణాలు బయటకు కనిపించకుండా స్కార్ఫ్ లేదా చీర కొంగుతో జాగ్రత్తగా కప్పుకోవాలి. పరిసరాల పరిశీలన: బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు మీ చుట్టుపక్కల ఎవరు ఉన్నారో గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలి. పోలీసులకు సమాచారం ఇవ్వండి బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతున్న ఈ తరుణంలో చిన్నపాటి అజాగ్రత్త పెద్ద నష్టానికి దారితీస్తుందని ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఎక్కడైనా అనుమానితులు కనిపిస్తే లేదా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100 లేదా 112 కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# సిపిఐ డోన్ మండల కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బి. నారాయణ పై దాడి ని ఖండించండి

### అధికార పార్టీ తొత్తుల వ్యవహరిస్తున్న డోన్ పట్టణ సిఐ ఇంతియాజ్ భాషా పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

డోన్ మండల కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బి కే యం యు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి. బి నారాయణ పై డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాష అమానసంగా దాడి చేసి గాయపరచడం దుర్మార్గమైన చర్యని వెంటనే సిఐ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం( డి.కె.ఎం.యు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి. జి సోమన్న. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్. జి హరినాథ్ ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు. భూమని శ్రీనివాసులు. డి శ్రీనివాసులు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి లక్ష్మీదేవి. డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ. నంద్యాల జిల్లా డోన్ మండలం తిమ్మాపురం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల లో జరుగున్న అవినీతి అక్రమాలు పరిశీలించగా గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్లే వాళ్ళు కేవలం 9 మంది మాత్రమే పనులు చేస్తుంటే మస్టర్ లో మాత్రం ఫీల్డ్ అసిస్టెంట్ గా చలామణి అవుతున్నా శ్రీనివాసులు తనకు ఇష్టం వచ్చిన వారికి అంటే దదాపుగా 54 మందికి హాజరు వేయడం జరిగిందని ఈ విషయంపై నంద్యాల జిల్లా పిడి సూర్యనారాయణ కి ఫిర్యాదు చేయగా నేడు వెంటనే స్పందించి తిమ్మాపురం గ్రామానికి ఎం పి డి ఓ , ఏ పి ఓ వెంటనే అక్కడ జరిగిన అవినీతి అక్రమాలపై పరిశీలించి గమనించగా తప్పుడు నివేదికలు జరుగుతున్నాయని అధికారులు గమనించగా అక్కడే ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ గా చలామణి అవుతున్నా శ్రీనివాసులు మహిళలని చూడకుండా నానా దుర్భాసలాడగా స్థానిక నాయకులు వారించగా వినకుండా అధికార పార్టీ అనే అహంకారం దౌర్జన్యంతో వారిపై దాడి చేస్తే అధికార పార్టీ తొత్తుగా




వ్యవహరిస్తున్న డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాషా సిపిఐ మండల కార్యదర్శి బి నారాయణ స్థానిక సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి చల్లా సురేష్ పై లాటితో దాడి చేయగా తీవ్ర గాయాలు కావడము జరిగిందని తెలిపారు . అధికార పార్టీ తొత్తులుగా వ్యవహరిస్తున్న పట్టణ సీఐ ఇంతియాజ్ భాషా పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని మహిళలపై దుర్భాసలాడి దాడికి ప్రయత్నించిన తిమ్మాపురం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గా చలామణి అవుతున్న శ్రీనివాసులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని పై నాయకులు హెచ్చరించారు.

# కర్నూలు ఎంపీపై నిందలు వేయడం సబబు కాదు

### (గడివేముల మండల కురువ సంఘం.)

పల్లె వెలుగు దినపత్రిక గడివేముల

కర్నూలు జిల్లా ఎంపీ బస్తీపాటి నాగరాజు పై కొంతమంది వాల్మీకులు నిందలు వేయడం సబబు కాదని గడివేముల మండలం కురువ సంఘం నాయకులు, ఉమ్మడి కర్నూలు జిల్లా కురవ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే పాపారాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి రామకృష్ణ, బిలకల గూడూరు గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా డైరెక్టర్ యుగంధర్ ప్రసాద్, మరియు గడివేముల మండల కురువ సంఘం అధ్యక్షుడు,& బిలకల గూడూర్ ఎంపీటీసీ రామస్వామి, వైస్ ప్రెసిడెంట్ కత్తి శ్రీనివాసులు, గురువారం నాడు బిలకల గూడూరు గ్రామంలోని కురువ సంఘం మరియు గొర్రెల పెంపకం దారుల కమిటీ కార్యాలయం దగ్గర తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గూడూరు మండలం పొన్నకల్ గ్రామానికి చెందిన వాల్మీకి యువకులపై పెట్టిన ఫోక్స్ కేసు విషయంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుకు ఎలాంటి సంబంధం లేదని గడివేముల మండల కురువ సంఘం నాయకులు గురువారం నాడు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. గూడూరు మండలం పొన్నకల్ గ్రామానికి చెందిన కురువ మైనర్ బాలికకు జరిగిన అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై చట్టం ప్రకారం పోలీసులు ఫోక్స్ కేసు నమోదు చేశారు. ఈ విషయంలో పోలీసులు తమ పని తాము చేసుకొని పోగా కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పెట్టించినట్లు కొంతమంది వాల్మీకులు చెప్పడం సమంజసం కాదని ఈ కేసు కు ఎంపీ నాగరాజు కు ఎలాంటి సంబంధం లేదని కేసును పక్కదారి పట్టించడానికి కొంతమంది వ్యక్తులు ఇలాంటి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పొన్నకల్ గ్రామంలో రెండు కుటుంబాల మధ్య జరిగిన గొడవలకు కర్నూలు ఎంపీ బస్తి పార్టీ నాగరాజుకు ఎలాంటి సంబంధం లేదని గడివేముల మండల కురవ సంఘం తీవ్రంగా ఖండిస్తూ తమ



ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా కురవ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు పాపారాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి రామకృష్ణ ,జిల్లా గొర్రెల పెంపకం దారుల డైరెక్టర్ యుగంధర్ ప్రసాద్, మండల కురవ సంఘం ప్రెసిడెంట్ రామస్వామి, వైస్ ప్రెసిడెంట్ కత్తి శ్రీనివాసులు ,నాయకులు ఎం.వి వెంకట శ్రీనివాసులు, కే వెంకటరాముడు, పోతురాజు వెంకటస్వామి, కే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ జమ్ముల పరమేశ్వరి దేవి అమ్మవారి కి ప్రత్యేక పూజలు

### ఆలయ ధర్మకర్త ఈరన్న గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు

నందవరం పల్లె వెలుగు జనవరి 29





నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ జమ్ముల పరమేశ్వరి దేవి అమ్మవారి మొదటి సంవత్సరం సందర్భంగా ఆలయ ధర్మకర్త ఈరన్న గౌడ్,కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గురువారం అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో ముందుగా గణపతి పూజ,కుంకుమ అర్చన,ఆకుపూజ చేసిన గ్రామ ప్రజల పైనా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని హోమం కాల్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ ప్రజలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మాధవరావు దేశాయి,రైస్ మిల్లు నారాయణ రెడ్డి,సర్పంచ్ వీరుపాక్షి రెడ్డి భాస్కర్,బూదురు రాఘవేంద్ర రెడ్డి,టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ భార్గవ్ యాదవ్,గజేంద్ర రెడ్డి,భ్రమనందరెడ్డి,ధర్మపురం బోడి స్వామి,గ్రామ ప్రజలు,భక్తులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No 37ACDFM5466G1Z1
RNI-APTEL/2012/48496



# లెప్రసీ అవగాహన ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలి

**-కుష్టు వ్యాధి నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం**

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలన లక్ష్యంగా చేపట్టనున్న కార్యక్రమంలో భాగంగా “స్పర్శ“ లెప్రసీ అవగాహన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో వైద్య శాఖ వారి ఆధ్వర్యంలో “స్పర్శ“ లెప్రసీ అవగాహన కార్యక్రమం సంబంధించిన కరపత్రాన్ని సంబంధిత వైద్యాధికారులతో కలిసి కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కుష్టు వ్యాధిగ్రస్తులకు మహాత్మా గాంధీ చేసిన సేవలకు గౌరవ సూచకంగా ఆయన వర్ధంతి అయిన జనవరి 30ను ప్రతి సంవత్సరం “యాంటి లెప్రసీ డే”గా నిర్వహించబడుతున్నదని తెలిపారు. ఈ రోజున అన్ని ఆరోగ్య సంస్థల్లో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ సంవత్సరం “వివక్షతను అంతం చేయడం – గౌరవాన్ని కాపాడుదాం “ అని థీమ్ తో జనవరి 30 నుండి ఫిబ్రవరి 13, వరకు 15 రోజుల పాటు జిల్లావ్యాప్తంగా “స్పర్శ“ లెప్రసీ అవగాహన ప్రచార వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కాలంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామాలు, వార్డులు, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు కుష్టు వ్యాధి లక్షణాలు, నివారణ మార్గాలు, చికిత్స విధానాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని ఆదేశించారు. కుష్టు వ్యాధిపై ఉన్న అపోహలు, వివక్షతను తొలగిస్తూ బాధితులకు గౌరవభావంతో సేవలు అందించాలని, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి పూర్తి చికిత్స అందించడం ద్వారా నిర్మూలన సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డా. భాస్కర్, డా. జి. మల్లికార్జున రెడ్డి, డా. జఫ్రులా, టి. చంద్రశేఖర్ రెడ్డి, వై. సుబ్రహ్మణ్యం తదితర వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రేపు ఉద్యోగుల సమస్యల పరిష్కార కార్యక్రమం

*-జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.*



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రేపు (జనవరి 30) ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో పరిష్కరించగల సమస్యలకు అర్జీలు స్వీకరించి, 15 రోజుల్లోగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర స్థాయి అంశాలను సంబంధిత అధికారులకు వివరిస్తామన్నారు. వార్షిక ఇంక్రిమెంట్లు, స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు, కార్యాలయాల మౌలిక సదుపాయాలు, మహిళా ఉద్యోగుల సమస్యలు తదితర అంశాలపై అర్జీలు స్వీకరిస్తామని వివరించారు. అలాగే, క్రమశిక్షణారాహిత్య కేసులు పెండింగ్‌లో ఉండటంతో పదోన్నతులు, ఇంక్రిమెంట్లు నిలిచిపోయిన అర్జీలను కూడా పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పక హాజరు కావాలని ఆదేశించారు.

# లింగాపురంలో పశు వైద్య శిబిరం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 29:

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలో గురువారం ఉచిత పశువైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో 98 పెద్ద పశువులకు, 35 దూ డలకు 420 గొర్రెలు మరియు మేకల కు నటన నివారణ మందులను త్రాగించడం జరిగింది 25 గర్భకోశ వ్యాధులకు, సంబంధించి 45 సాధారణ కేసులకు చికిత్స అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి అనూష, జేవీవో లక్ష్మీనారాయణ, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో వినయం కీలకం

**నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్న రాముడు**



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

కర్నూలు నగరపాలక సంస్థకు వచ్చే ప్రజలతో వినయంగా వ్యవహరించడం, ప్రతి దరఖాస్తును సహనంతో పరిశీలించడం అత్యంత కీలకమని నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు. గురువారం నగరపాలక కార్యాలయంలోని జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ విభాగాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, పలు దస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడంతో పాటు విధి వేళల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. నగరపాలక సంస్థకు మంచి పేరు తీసుకొచ్చేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు.?

# రహదారి భద్రతా నియమాలను పాటించాలి










***-37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా నగరంలో వాక్‌థాన్ నిర్వహణ***

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించి, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా గురువారం స కలెక్టరేట్ ప్రాంగణం నుండి రాజ్ విహార్ వరకు నిర్వహించిన వాక్‌థాన్ (ఔశ్రీఎఖ్రశీఅ) ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, జిల్లా పోలీసు అధికారి ఎస్పీ విక్రాంత్ పాటిల్ కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ ధరించకపోవడం వంటి నిర్లక్ష్య ధోరణులే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని అన్నారు. జాగ్రత్తలు పాటించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, రహదారి భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. యువత రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకుని ఇతరులకు కూడా సందేశం ఇవ్వాలని కోరారు. ఈ వాక్‌థాన్ ర్యాలీలో జిల్లా అధికారులు, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగులు, విద్యార్థులు, పాల్గొని రహదారి భద్రతపై నినాదాలు చేసి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి శాంత కుమారి, ఆర్ అండ్ బి ఎస్.ఈ మహేశ్వర్ రెడ్డి, ఆర్టీవో భరత్ చావన్, కార్పొరేటర్ పద్మలత, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల క్రీడాకారిణి పల్లవికి జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పతకం







**-హర్యానాలో జరిగిన 34వ -జాతీయస్థాయి పోటీలలో రజత పతక విజేత.**

**-సత్కరించిన నంద్యాల లయన్స్ క్లబ్.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల కు చెందిన క్రీడాకారిణి పల్లవి హర్యానా రాష్ట్రంలోని ఫరీదాబాద్ లో ఇటీవల అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కు అనుబంధంగా ఉన్న పవర్ లిఫ్టింగ్ ఇండియా నిర్వహణలో జరిగిన 34వ జాతీయ క్లాసిక్ బెంచ్ ప్రెస్ చాంపియన్ షిప్ పోటీలలో జూనియర్ విభాగంలో 43 కేజీల కేటగిరీలో ద్వితీయ స్థానం సాధించి రజత పతకం అందుకుంది. ఈ సందర్భంగా నంద్యాల క్రీడా సమాఖ్య కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ తరపున పల్లవిని ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ ఒలింపిక్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్ శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ పల్లవి గతంలో కూడా రాష్ట్ర, జాతీయ స్థాయిలలో పవర్ లిఫ్టింగ్ పోటీలలో ప్రతిభ కనబరచి పతకాలు సాధించిందని ఇప్పుడు మరొకసారి జాతీయస్థాయిలో బెంచ్ ప్రెస్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో విజయం సాధించడం నంద్యాలకు గర్వకారణం అన్నారు. నిరంతర సాధన ద్వారా భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు,కోశాధికారి అమిదేల జనార్ధన్, పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మహేష్ పాల్గొన్నారు.

# క్రాంతి నగర్‌లో కుక్కల టీకాలు

**-కమిషనర్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ర్యాబీస్ వ్యాక్సినేషన్ ప్రారంభం.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

పట్టణంలోని క్రాంతి నగర్ ప్రాంతంలో వీధి కుక్కల సమస్యపై మున్సిపాలిటీ బలమైన చర్యలు చేపట్టింది. ప్రజల నుంచి అధికంగా ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న గురువారం క్రాంతి నగర్‌కు వెళ్లి, కుక్కల ర్యాబీస్ వ్యాక్సినేషన్ ప్రక్రియను దగ్గరుండి పరిశీలిస్తూ స్వయంగా ప్రారంభించారు. కుక్కలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అక్కడికక్కడే ర్యాబీస్ టీకాలు వేయించి, టీకా వేసిన కుక్కలను అదే ప్రాంతంలో తిరిగి వదులుతున్నట్లు కమిషనర్ తెలిపారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా కొనసాగిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రతి వారం బుధవారం, గురువారం, శుక్రవారం రోజుల్లో ర్యాబీస్ వ్యాక్సినేషన్ నిర్వహిస్తామని, సోమవారం, మంగళవారం, శనివారం రోజుల్లో కుక్కల నియంత్రణ చర్యలు, ఆపరేషన్లు కొనసాగుతాయని వెల్లడించారు. కుక్కల సమస్యను శాస్త్రీయంగా, మానవీయంగా పరిష్కరించడమే మున్సిపాలిటీ లక్ష్యమని తెలిపారు. క్రాంతి నగర్‌తో పాటు పట్టణంలోని ఇతర ప్రాంతాల్లో కుక్కలు అధికంగా ఉన్న ప్రాంతాల వివరాలను ప్రజలు శానిటేషన్ సూపర్వైజర్ మురళీధర్, ఇన్‌స్పెక్టర్లు లక్ష్మినారాయణ, శివప్రసాద్ రెడ్డి లేదా ఇతర మున్సిపల్ సిబ్బందికి వెంటనే తెలియజేయాలని కమిషనర్ కోరారు. ప్రజల సహకారంతో వీధి కుక్కల సమస్యను సమర్థవంతంగా నియంత్రిస్తామని ఆయన తెలిపారు.

# చిరుత వస్తూనే ఉంది

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 29 :**



నల్లమల అడవి ప్రాంతానికి సమీపంలో ఉన్న నాయుడు చెరువు చెంచుగూడెం లోకి చిరుత వస్తూనే ఉంది. బుధవారం రాత్రి చిరుత పులి గూడెంలోకి ప్రవేశించి కుక్కలను ఎత్తుకొని పోయింది. గూడెంలో చిరుత పులి వస్తుందన్న సమాచారంతో అటవీ శాఖ అధికారులు రెండు రోజుల క్రితం అత్యంత ఆధునీకరణమైన రెండు కెమెరాలు గూడెం పరిసరాల్లో ఏర్పాటు చేశారు. కెమెరాలు ఏర్పాటు చేసిన పరిసరాల్లో చిరుత పులి సంచరిస్తే ఈ కెమెరాలు క్లిక్కుమనిపిస్తాయి. అటవీ అధికారులు ఏర్పాటుచేసిన కెమెరా పరిసరాల్లో కాకుండా ఇతర ప్రాంతంలో చిరుత ప్రవేశించి కుక్కలను ఎత్తుకెళ్లినట్లుగా సమాచారం. ఈ విషయాన్ని గుర్తించిన అటవీ సిబ్బంది కెమెరాలను మరో ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

# వైయస్సార్ నగర్ క్రిస్టియన్ స్మశాన వాటికకు నిధులు ఉన్న డెవలప్మెంట్ చేయని అధికారులు

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ )సిపిఎం పార్టీగా వైయస్సార్ నగర్ క్రిస్టియన్ స్మశాన వాటిక సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ని, అదేవిధంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా ని కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించడం జరిగింది. అయితే 2015 సంవత్సరంలో వైయస్సార్ నగర్ లో క్రిస్టియన్స్ కుటుంబాలు ఎక్కువ ఉండడంతో అప్పటి ప్రభుత్వం 2ఎకరాల 52 సెంట్లు క్రిస్టియన్ బర్రెల గ్రౌండ్ కు ఇచ్చింది. అప్పటినుంచి ఇప్పటివరకు అభివృద్ధికి నోచుకోలేదు. అక్కడ ఉన్న పాస్టర్స్ అందరూ 2015 సంవత్సరం నుంచి మా స్మశానాన్ని డెవలప్ చేసి ఇవ్వాలని అప్పటి ప్రభుత్వ నాయకులను అధికారులను కలిశారు కానీ పనులు జరగలేదు. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ మంత్రి ఫరూక్ ని, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని కలిసి సమస్యలను వివరించారు. ఈ యొక్క సమస్యలను పరిష్కరించమని మున్సిపల్ కమిషనర్ కి చెప్పారు. ఈ యొక్క స్మశాన వాటిక డెవలప్మెంట్ కోసం మున్సిపాలిటీ పది లక్షల రూపాయలు విడుదల చేసింది. కాంట్రాక్టర్ కూడా నేను చేస్తానని ఒప్పుకున్నాడు. అయితే ఈ యొక్క





సమస్య మాత్రం ముందుకు కుదరలేదని అన్నారు . వైయస్సార్ నగర్ లో దళితులు చనిపోతే పూడ్చుడానికి అక్కడ కరెంటు వసతిగానీ, నీళ్ల వసతి గాని, రోడ్ల వసతి గాని లేదు. చనిపోయిన తర్వాత బాడీని తీసుకొని పోవాలంటే ముళ్ళ కంపలల్లో తీసుకొని పోవాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. శవాన్ని పూడ్చుకోవడానికి ఇబ్బంది పడాల్సిన పరిస్థితి కనపడుతుందని అన్నారు. ఈ ప్రభుత్వాలకు ఈ అధికారులకు దళితులు అంటే ఎంత ప్రేమ ఉందో కనపడుతుంది. స్మశానంలో చనిపోయిన తర్వాత అంతిమ గడియ ఆ సమయంలో కూడా దళితుడు అంటరానితనం ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. ఈ యొక్క స్మశాన వాటికకు నిధులు విడుదలైన కాంట్రాక్టర్లు రావడంలేదని అబద్ధాల మాటలతో కాలం గడుపుతున్నారు. ఇంకో పక్క వైయస్సార్ నగర్ లో దళితులు చనిపోతే చందాలు వేసుకొని పూడ్చాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. కాబట్టి తక్షణమే వైయస్సార్ నగర్ దళితుల స్మశాన వాటికలో కంపచెట్లను తొలగించి రోడ్లను వేసి లైట్లు వేసి నీటి సౌకర్యాన్ని కూడా కల్పించాలని వారు అధికారులను కోరారు. మరో పక్క మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్ని సా మూడు రోజులలో పని మొదలు పెడతామని హామీ ఇచ్చారు. తక్షణమే చెప్పిన మాట నిలబెట్టుకోవాలని వారు కోరారు. లేకుంటే ఈసారి మున్సిపల్ ఆఫీస్ ముందు ఆ యొక్క స్మశాన వాటిక సమస్య పరిష్కారం అయ్యేంతవరకు అక్కడే కూర్చుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ నగర్ పాస్టర్స్, సురేష్,ఏసు పాదం,సామేలు, ఇజ్రాయిల్, విలియమ్స్, శేఖర్,,ఏసేబు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు విచక్షణారహితంగా వాడొద్దు: ఏవో

?




**మహానంది, పల్లె వెలుగు**



యూరియా ఎరువులు విచక్షణారహితంగా వాడరాదని, అవసరం మేరకే వాడాలని మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం నందిపల్లె గ్రామంలో వరి పంటలో గ్యాప్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ..వరి పంటలో మిత్ర పురుగులు, శత్రువు పురుగులను గుర్తించి అవసరమైతే మాత్రమేరసాయనీక పురుగు మందులు పిచికారి చేయాలన్నారు. పంటను గమనించి విశ్లేషించి చర్చించి నిర్ణయం తీసుకోవడం ద్వారా రసాయనిక ఎరువులు,పురుగుమందుల వాడకాన్ని తగ్గించుకోవచ్చునని అన్నారు. వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ పురుగుమందును పిచికారి చేయడం ద్వారా లేదా క్లోరాంతరనిలిప్రోల్ గుళికలను చల్లుకోవడం ద్వారా నివారించుకోవచ్చునని తెలియజేశారు. రైతులు అధికంగా సేంద్రియ ఎరువులు, ప్రకృతి వ్యవసాయ సంబంధిత ఎరువులు వాడుట ద్వారా భూమిలో కర్బన శాతాన్ని పెంచుకోవాలని, తద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలను గడువులోపల పూర్తి చేయాలి





**-నిర్మాణ పనుల్లో వేగాన్ని పెంచండి.**

**-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో నిర్దేశించిన ఇళ్ల నిర్మాణాల పనులను గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి మున్సిపల్ కమిషనర్లు, డీఎల్‌డివోలు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉగాది నాటికి 10,178 ఇళ్లు పూర్తి చేయాలని నిర్దేశించిన లక్ష్యంలో భాగంగా వారపు లక్ష్యాలు కూడా నిర్దేశించుకుని పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బేస్‌మెంట్ లెవల్ లో ఉన్న 6,905 లెంటల్ లెవల్ లో ఉన్న 2,794, రూఫ్ లెవల్‌లో ఉన్న 479 ఇళ్లన్నీ ఉగాది నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 పథకం కింద మంజూరైన 2,348 ఇళ్లలో 409 ఇళ్లు గ్రౌండింగ్ అయ్యాయని మిగిలిన 1,939 ఇళ్లను కూడా ఫిబ్రవరి 5 నాటికి వంద శాతం గ్రౌండింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. చెంచు కాలనీల్లో నిర్మించే పీఎమ్ జన్మన్ కింద మంజూరైన 556 గృహాలలో 282 ఇళ్లు గ్రౌండింగ్ అయ్యాయని మిగిలిన 334 ఇళ్లను కూడా గ్రౌండింగ్ చేయాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లకు సంబంధించి మంజూరైన 26,609 యూనిట్లలో 12,394 పూర్తి అయ్యాయని బేస్మెంట్ స్థాయిలో ఉన్న 3,312 వ్యక్తిగత మరుగుదొడ్లతోపాటు పెండింగ్ లో ఉన్న టాయిలెట్లను కూడా గ్రౌండింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (ఆల్ ప్లస్) కార్యక్రమానికి సంబంధించి పెండింగ్లో ఉన్న డేటాను తక్షణమే పూర్తి చేయాలన్నారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్న అంశాన్ని ప్రతి అధికారి దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయండి

**సిఐటియు, ఏఐటియుసి,ఐ ఎఫ్ టి యు ప్రజా సంఘాలు.**

**ఆదోని (పల్లె వెలుగు):**



ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల సమావేశంలో సిఐటియు పి ఎస్ గోపాల్ తిప్పన్న, ఏ ఐ టి యు సి భీమేష్, బి.వెంకన్న,ఐ ఎఫ్ టి యు ఎంకప్ప,నరసన్న వీరు మాట్లాడుతూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మికులు కర్షకులు సంఘటిత అసంఘటిత కార్మికులు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి. అంగన్వాడీ ఆశా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి. రవాణా రంగం మరియు హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. అసంఘటిత రంగం కార్మికులకు జీవిత భద్రత కల్పించాలి. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం రంగ సంస్థల ప్రైవేటు కరణ పెట్టుబడుల ఉపసంహరణను ఆపాలి. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలోనే ఉంచాలి. కనీస వేతనం 26,000 ఇవ్వాలి. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని దేశవ్యాప్తంగా ఈ డిమాండ్స్ తో 12న పెద్ద ఎత్తున సమ్మె జరుగుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమమే“కూటమి“ ధ్యేయం

**-బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమీక్ష**



**అమరావతి జనవరి 29 (పల్లె వెలుగు):**

రాష్ట్రంలోని మైనారిటీ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. మైనారిటీ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, మైనారిటీ సంక్షేమ శాఖ వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ప్రస్తుత బడ్జెట్ వినియోగం, వచ్చే ఆర్థిక సంవత్సరంకు సంబంధించి బడ్జెట్ రూపకల్పన, పీఎంజేవికే,పియం వికాస్ తదితర విషయాలపై మంత్రి సమీక్ష చేశారు.గురువారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష జరిగింది.2025-2026 ఆర్థిక సంవత్సరంలో మైనారిటీల సంక్షేమానికి కేటాయించిన బడ్జెట్, వినియోగంలో చేపట్టిన వివిధ అంశాలకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితిపై మంత్రి ఆరా తీశారు. కేటాయించిన బడ్జెట్ను సంబంధిత ప్రయోజనాలకు పూర్తిగా వినియోగించాలని ఆదేశించారు. వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో మైనారిటీల సంక్షేమానికి ఉద్దేశించి ప్రాధాన్యత అంశాల వారీగా బడ్జెట్ ప్రతిపాదన రూపొందించాలని మంత్రి ఆదేశించారు. కేంద్రం నుంచి వివిధ పథకాల ద్వారా వస్తున్న నిధులను మైనారిటీ వర్గాల సంక్షేమానికి రాబట్టుకోవడం తోపాటు, కేంద్ర నిధులను వినియోగించుకోవడంలో ప్రణాళికాబద్ధంగా, కార్యాచరణ సిద్ధం చేసుకుని ముందుకు నడవాలని హెచ్ఓడీ లను మంత్రి ఆదేశించారు.వచ్చే ఆర్థిక సంవత్సరంలో మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా చేపట్టాల్సిన వివిధ సంక్షేమ , అభివృద్ధి పనుల కార్యాచరణను కూడా సిద్ధం చేయాలన్నారు . ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని మంత్రి కి మైనారిటీ సంక్షేమ అనుబంధ విభాగాల అధిపతులు వివరించారు.ప్రధాన మంత్రి విరాసత్ క సంవర్ధన్ ( పీఎం వికాస్ ), ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం ( పీఎంజేవీకే ), జాతీయ మైనారిటీల అభివృద్ధి ఆర్థిక సంస్థ ( ఎన్ఎండి ఎఫ్ సి ) పథకాల ద్వారా రాష్ట్రానికి వచ్చే నిధుల వినియోగం పక్కాగా చేయాలని మంత్రి ఆదేశించారు.2026-2027 ఆర్థిక సంవత్సరంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాల పంపిణీ, నూర్ భాషా/ దూదేకుల కార్పొరేషన్, షేక్ కార్పొరేషన్ లకు నిధులు కేటాయింపు తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రాధాన్యత క్రమం లో షాది ఖానాల, క్రిస్టియన్ భవనాల నిర్మాణం, వివిధ అభివృద్ధి పనులు,హజ్ యాత్ర-2026 కు ముందస్తు ఏర్పాట్లు,వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, అభివృద్ధి తదితర అంశాలపై మైనారిటీ సంక్షేమ శాఖ విభాగాలు ఏ విధంగా ముందుకు సాగుతున్నాయన్న విషయాలపై మంత్రి ఫరూక్ ఆయా విభాగాల ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర స్థాయి అధికారులందరూ జిల్లాలలో విస్తృతంగా పర్యటించి డిపార్ట్మెంట్ ఆస్తులు, షాదీఖానాలు, కమ్యూనిటీ హాల్స్, కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు , లైబ్రరీలు, పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్లు తనిఖీలు చేసి సమస్యలేమైనా ఉంటే సరిదిద్ది సక్రమంగా పనిచేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి, వక్ఫ్ బోర్డు సీఈవో యాకుబ్ భాష, క్రిస్టియన్ కార్పొరేషన్ ఎండి ఏ.శేఖర్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్ పీర్, మైనారిటీ కమిషన్ కార్యదర్శి నిజాముద్దీన్, కమీషనర్ కార్యాలయ డీడీ సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499



# రాయలసీమకు చంద్రబాబు 'జల ద్రోహం'..సీమ గుండె చప్పుడు 'పోతిరెడ్డిపాడు' గర్జన!





**-ఫిబ్రవరి 5న చలో పోతిరెడ్డిపాడు: రాయలసీమ హక్కుల కోసం వైఎస్ఆర్సిపి సమరశంఖం**

**-తెలంగాణతో బాబు లోపాయికారి ఒప్పందం.. సీమ నోట్లో మట్టి కొట్టే కుట్ర!**

**-నంద్యాల వేదికగా ఉమ్మడి జిల్లాల నేతల 'యుద్ధ' భేటీ**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

"రాయలసీమ రక్తం తాగేందుకు చంద్రబాబు మళ్ళీ సిద్ధమయ్యారు. తన స్వార్థ రాజకీయాల కోసం ఈ గడ్డ ప్రయోజనాలను తెలంగాణ సర్కార్‌కు తాకట్టు పెట్టారు" అని వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి నిప్పులు చెరిగారు. సీమ ప్రాజెక్టుల భవితవ్యంపై ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు మరియు ముఖ్య నేతలతో నిర్వహించిన సమావేశం రణరంగంగా మారింది. *చంద్రబాబుది 25 ఏళ్ల వంచన!* సమావేశం అనంతరం కాటసాని రామభూపాల్ రెడ్డి గారు గర్జించారు: "1999 నుంచి చంద్రబాబుది సీమపై సవతి తల్లి ప్రేమే. సాగునీటి ప్రాజెక్టులను పెండింగ్‌లో పెట్టి ఈ ప్రాంతాన్ని కరువుకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారు. దివంగత నేత వైఎస్సార్ జలయజ్ఞం ద్వారా సీమకు జీవం పోస్తే.. జగన్ మోహన్ రెడ్డి గారు రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా ఈ గడ్డను సస్యశ్యామలం చేసే సాహసం చేశారు. కానీ, చంద్రబాబు తన దత్తపుత్రుడితో కలిసి ఈ ప్రాజెక్టును అడ్డుకుంటూ సీమ ప్రజల పాలిట శనిలా మారారు." **నీటి దొంగతనానికి బాబు వత్తాసు!** శ్రీశైలం ప్రాజెక్టులో నీటి మట్టం 800 అడుగులు కూడా చేరకముందే తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా నీటిని తరలిస్తుంటే, చంద్రబాబు ఎందుకు నోరు మెదపడం లేదని కాటసాని ప్రశ్నించారు. మనకు దక్కాల్సిన 22 టీఎంసీల వాటాను అడ్డుకోవడానికి బాబు చేస్తున్న కుతంత్రాలను సీమ సమాజం గమనిస్తోందని హెచ్చరించారు. ఎత్తిపోతల పథకం పూర్తి కాకపోతే సీమలో చుక్క నీరు లేని దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. **ఫిబ్రవరి 5న సత్తా చాటుతాం..** సీమ హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామని, ఫిబ్రవరి 5న పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వద్ద నిర్వహించే బహిరంగ సభ చంద్రబాబు కళ్లు తెరిపించేలా ఉంటుందని నేతలు స్పష్టం చేశారు. గ్రేటర్ రాయలసీమ వాసులంతా ఈ నిరసనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. **సమావేశంలో పాల్గొన్న గ్రేటర్ రాయలసీమ గొంతుకలు:** ఈ కీలక సమావేశంలో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఎస్.వి. మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే విరూపాక్షి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాద్ భాషా, శిల్పా చక్రపాణి రెడ్డి, కాటసాని రామిరెడ్డి, గంగుల ప్రభాకర్ రెడ్డి, బుట్టా రేణుక, కంగాటి శ్రీదేవి తదితరులు పాల్గొని సీమ ప్రయోజనాల కోసం ఏకతాటిపై నిలిచారు.

# బండి ఆత్మకూరులో చకచకా సిమెంటురోడ్డు డ్రైన్ల నిర్మాణపు పనులు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 29:**

బండి ఆత్మకూరులో అశ్వర్థ నారాయణ అరుగు వద్ద ( ఆంజనేయ స్వామి గుడి ) రోడ్డు నిర్మాణపు పనులు చక చకా సాగుతూ ఉన్నాయి. రావి చెట్టు నుండి కుందునది వరకు సిమెంటు రోడ్డు వేసేందుకుగాను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి 5 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. గతంలో ఇక్కడ సిమెంట్ రోడ్డు వేసేందుకు నిధులు మంజూరైనప్పటికీ కొందరు స్థానికుల ప్రతిఘటనతో రోడ్డు పనులు నిలిచిపోతూ వస్తున్నాయి. దాదాపు 30 సంవత్సరాల కాలం నుండి ఈ రోడ్డు దుర్భరంగా ఉండటంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడే పరిస్థితిలు నెలకొని ఉండేవి. ఈసారి మాత్రం ఈ రోడ్డు వేసే విషయంలో స్థానిక తెలుగుదేశం మాజీ అధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొని స్థానికులను నచ్చజెప్పి సిమెంటు రోడ్డు వేయించేందుకుగాను శ్రీకారం చుట్టారు. గత నాలుగు రోజుల నుండి ప్రొక్ లైనరు తెప్పించి రోడ్డును చదును చేసే పనులకు పూనుకుంటున్నారు. రోడ్డు నిర్మాణానికి విద్యుత్ స్తంభాలు అడ్డురావడంతో వాటిని కూడా



తొలగించి నూతనంగా స్తంభాలు ఏర్పాటు చేసే చర్యలు చేపడుతున్నారు. విద్యుత్ ట్రాన్స్కో కంబగిరి, సిబ్బంది వెంకటయ్య వెంకట శేషయ్య స్తంభాల ను ఏర్పాటు చేసే దిశగా పనులను పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు మురుగునీళ్లు వెళ్ళిపోయేందుకు వీలుగా, డ్రైనేజీ నిర్మాణాలను కూడా చేపడుతున్నారు. ఈ ప్రాంతం నుండి ఆదర్శ పాఠశాలకు ఆర్టీసీ బస్సులు వెళ్లేందుకు ఆక్రమణలు కూడా అడ్డు రావడంతో ఆక్రమణలను స్వల్పంగా తీసివేసి రోడ్డును వెడల్పు చేసి బస్సులు సులభతరంగా పాఠశాలకు వెళ్లేలా



చర్యలు తీసుకుంటూ ఉన్నారు. బండి ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మిరెడ్డి, సిద్దయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ చైతన్య ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు. రోడ్డు చదును చేసే విషయంలో కులాయి పైపులకు లీకులు ఏర్పడుతూ ఉండటంతో గ్రామపంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ అక్బర్ లీకులకు మరమ్మత్తు పనులను చేయిస్తున్నారు. మరో వారం రోజుల్లో సిమెంటు రోడ్డు నిర్మాణం పూర్తి అయ్యే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ







**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చాంద్ భాషా తన యొక్క సిబ్బందితో నంద్యాల పట్టణ కేంద్రంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో ఆటోడ్రైవర్లను, వాహనదారులను, ప్రజలను సమావేశపరిచి అందరికీ సులువుగా అర్థం చేసుకునే విధంగా దృశ్య మాధ్యమాల ద్వారా మరియు గోడ ప్రతుల ద్వారా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలు కలిగి కలిగి ఉండాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ తప్పిదంతోనే జరుగుతున్నాయని కావున మోటర్ సైకిల్ పై ప్రయాణించేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను మరియు వస్తువులను రవాణా చేయరాదని, డ్రైవర్ కు ఇరుపక్కల ప్రయాణికులను కూర్చోబెట్టుకొని వాహనం నడపరాదు అన్నారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అపరిమిత వేగంతో వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపరాదని మొదలగు రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

# మాజీ నౌవికా దళాధికారి భారత దర్శన్ యాత్ర

**14000 కిలోమీటర్ల ప్రయాణం పూర్తి**
?





**పాణ్యం జనవరి 29 పల్లె వెలుగు**

నౌకాదళాధికారిగా పదవీ విరమణ చేసి భారత దర్శన్ యాత్ర పేరుతో దేశవ్యాప్త పర్యటన చేపట్టిన మాజీ నౌకాదళాధి కారి గౌతమ్ నేగి గురువారం ఆర్ జి యం ఇంజనీరింగ్ విద్యార్థులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ దేశం పై ఉన్న మమకారంతో భారత దర్శన్ యాత్ర పేరుతో దేశవ్యాప్త పర్యటన చేపట్టి విద్యార్థులకు నౌకాదళం దేశానికి చేస్తున్న సేవలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు నౌకాదళం భారతదేశానికి చేస్తున్న సేవలను ఉపయోగాలపై ఆయన అవగాహన కల్పించారు. జేఎన్టీయూ అనంతపురంలో 1980 - 84లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన ఆయన 1984లో నావికా దళం లో చేరి అంచలంచెలుగా ఎదిగి నేవీలో కమాండర్ స్థాయికి ఎదిగారన్నారు. 35 ఏళ్ల అనంతరం పదవీ విరమణ చేసిన ఆయన 2025 నవంబర్ 5 న తన ధర్మపత్ని రశ్మి నేగితో భారత్ దర్శన్ యాత్ర చేపట్టినట్టు తెలిపారు. యాత్రలో 25 వేల కిలోమీటర్ల సందర్శన లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు కారులో 14000 కిలోమీటర్లు ప్రయాణించారు అన్నారు.ఇందులో భాగంగా ఆర్జీఎం మెకానికల్ విద్యార్థులకు నావిగా దళం లోఉన్న ఉపయోగాలు, విలువలు, సేవలు ఉద్యోగ అవకాశాలపై తన అనుభవాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. భారతదేశం ఎదుర్కొన్న ఎన్నో ఒడిదుడుకులను ప్రత్యక్షంగా చూసిన ఆయన దేశానికి నౌకాదళం చేస్తున్న సేవలను విద్యార్థులకు ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఇంజనీరింగ్ విద్యార్థులు ఎలా నౌకాదళంలో చేరాలో విషదీకరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం.శాంతి రాముడు,ఎండి ఎం శివరాం, ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్, మెకానికల్ హెచ్ ఓ డి తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొని గౌతమ్ నేగి దంపతులను ఘనంగా సన్మానించారు.

# ప్రభుత్వ చౌక దుకాణాల డీలర్లతో సమావేశం



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా గడివేముల మండలం తాసిల్దార్ కార్యాలయంలో గురువారం నాడు రేషన్ డీలర్ తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది,ఈ సమావేశంలో గడివేముల మండల తాసిల్దార్ వెంకటరమణ మరియు సివిల్ సప్లై డిటి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో డీలర్లకు వారు పలు సూచనలు సూచించారు. రేషన్ బియ్యం పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారులతో స్నేహభావంతో పిలుచుకోవలెను, ప్రభుత్వ చౌక దుకాణం ఎక్కడైతే ఉందో ప్రజలకు కనిపించే విధంగా చౌక దుకాణం పేరును ఏర్పాటు చేసే బోర్డులు కచ్చితంగా ఉండాలి, లబ్ధిదారులకు రేషన్ పంపిణీ సమయంలో ఎక్కడ ఎలాంటి అవకతవకలు లేకుండా చూసుకుని బాధ్యత డీలర్లదే, ప్రభుత్వం నిర్ణయించిన సమయం నుండి నియమ నిబంధనలను కచ్చితంగా పాటించవలెను, చౌక దుకాణంలో సరుకుల పట్టికను పంపిణీ చేస్తారో అందులో నమోదు చేసి ప్రజలకు కనిపించే విధంగా చూడాలి, ప్రతి కార్డు లబ్ధిదారునికి రసీదు ఇవ్వవలెను అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ హరికృష్ణ,ఆర్ఐ, ఎల్ల సుబ్బయ్య,మొదలగువారు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
శుక్రవారం 30- 2026

# వాహనదారులకు కొలిమిగుండ్ల సీఐ మద్దినేని రమేష్ బాబు హెచ్చరిక




**కొలిమిగుండ్ల విలేఖరి (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్:-**

కొలిమిగుండ్ల పట్టణంలోని స్థానిక బస్టాండ్ ప్రాంగణంలో సోమవారం సాయంత్రం కొలిమిగుండ్ల సీఐ మద్దినేని రమేష్ బాబు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌తో పాటు విస్తృత స్థాయిలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై ప్రత్యేకంగా దృష్టి సారించి బ్రెత్ అనలైజర్ ద్వారా పరీక్షలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు సీఐ తెలిపారు. సీఐ మద్దినేని రమేష్ బాబు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని, ఇది నేరమని ప్రజలు గుర్తించాలన్నారు. ప్రజల ప్రాణాల భద్రత కోసమే ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌తో పాటు హెల్మెట్ లేకుండా, లైసెన్స్ లేకుండా, ట్రిపుల్ రైడింగ్ చేసే వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి వాహన తనిఖీలు భవిష్యత్తులో కూడా నిరంతరంగాకొనసాగుతాయని, ప్రజలు స్వచ్ఛందంగా ట్రాఫిక్ నియమాలు పాటించి పోలీసులకు సహకరించాలని సీఐ కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.

# కోవెలకుంట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్స్పెక్టర్ హనుమంత్ నాయక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

మహిళల భద్రత, బాల్య వివాహాలు, పోక్సో కేసులు, సైబర్ భద్రత, ఈవ్ టీజింగ్, శక్తి యాప్, మొబైల్ ఫోన్ దుర్వినియోగం, రహదారి భద్రత మొదలగు వాటిపై జిల్లావ్యాప్తంగా అన్ని స్కూళ్ల కళాశాలలో వసతి గృహాలలో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు .జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు కోవెలకుంట్ల ఇన్స్పెక్టర్ హనుమంత్ నాయక్ ఆధ్వర్యంలో కోయిలకుంట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ సిబ్బంది సహకారంతో కలిసి మహిళల భద్రత, బాల్య వివాహాలు, పోక్సో కేసులు, సైబర్ భద్రత, ఈవ్ టీజింగ్, శక్తి యాప్, మొబైల్



ఫోన్ దుర్వినియోగం, రహదారి భద్రత మొదలగు వాటి గురించి అవగాహన కల్పించడంతోపాటు ఏదైనా అత్యవసర సమయంలో పోలీసు శాఖ సహాయం కొరకు100, 112, నంబర్లకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని అన్నారు . ఎవరైనా సైబర్ క్రైమ్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే1930



నెంబర్కు కాల్ చేసి సహాయం పొందవచ్చునని మరియు, మాదకద్రవ్యాల దుర్వినియోగానికి సంబంధించి 1972, మరియు చిన్నపిల్లలపై జరిగే అఘాయిత్యాలకు సంబంధించి1098 మొదలైన టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేసి సహాయం పొందవచ్చునని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాం విజయవంతం -బండి పరిమళ జ్యోతి

**కాశినాయన జనవరి 29 (పల్లె వెలుగు)**

విద్యాప్రదాత మార్గదర్శి దార్శినికుడు ముఖ్య వక్త ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ ఫణి రాజ కుమార్ స్థాపించిన హరిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాం ను మై వాయిస్ కోఆర్డినేటర్ పరిమళ జ్యోతి కాశి నాయన ,కలసపాడు మండల మై వాయిస్ స్కూల్ లెవెల్ విన్నర్స్ కు కాశినాయన మండలం రెడ్డి కొట్టాల ఉన్నత పాఠశాల నందు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగం మీద రౌండ్ టేబుల్ డిస్కషన్ జరిగింది.భారత రాజ్యాంగం లోని అంశాలు గురించి వక్తృత్వ పోటీని నిర్వహించారు. ఈ పోటీలో ప్రతిభ చూపిన విద్యార్థులకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరిమళ జ్యోతి హరిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఫణి రాజకుమార్ సహకారంతో ఎం.ఈ.ఓ నిర్మల, మహిమ షఫీ చేతుల మీదుగా మొదటి ,రెండవ, మూడవ మరియు కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఈ వక్తృత్వ పోటీలో మొదటి బహుమతి కలసపాడు మండలంలోని జడ్పీహెచ్ఎస్ తెల్లపాడు పాఠశాలలోని గురు జైష్ణవి, రెండవ బహుమతి కాశి నాయన మండలంలోని జడ్పీహెచ్ఎస్ వంకమర్రి పాఠశాలలోని తేజిత, మూడవ బహుమతి కాశి నాయన మండలంలోని జడ్పీహెచ్ఎస్ నర్సాపురం పాఠశాలలోని హర్షిత్, జడ్పీహెచ్ఎస్ రెడ్డి కొట్టాల పాఠశాలలోని రషీదా కు బహుమతులను, హరిత ఫౌండేషన్ సర్టిఫికెట్స్ ను అందజేశారు మరియు ఐదుగురికి కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఇంకా చెట్లను నాటే కార్యక్రమాన్ని చెట్లను విద్యార్థులకు దత్తత ఇవ్వడం జరిగింది. కాశి నాయన మండలం ఎంఈఓ నిర్మల, షఫీ కాసినాయన, కలసపాడు మండల ఉపాధ్యాయులు, జడ్పీహెచ్ఎస్ రెడ్డి కొట్టాల



ప్రధానోపాధ్యాయుడు వాకా చంద్రశేఖర్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాం విజయవంతం కావడానికి కృషి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు హరిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఫణి రాజ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉత్తమ బూతు లెవెల్ ఆఫీసర్( బి ఎల్ ఓ)కు సన్మానం



**పల్లె వెలుగు దినపత్రిక గడివేముల-**

నంద్యాల జిల్లా గడివేముల మండలం ఉత్తమ బూతులు ఆఫీసర్ ( బిఎల్‌వో) ప్రతిభ కనబరిచిన శ్రీమతి మల్లిక (పిఎస్ )323 బూతులెవరు ఆఫీసర్గా గడివేముల తాసిల్దార్ వెంకటరమణ సిబ్బంది తాసిల్దార్ కార్యాలయంలో ఆమెకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు, ఆయన మాట్లాడుతూ 16వ జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు. (బిఎల్‌వో) అనేది స్థానిక ప్రభుత్వ/సెమీ-గవర్నమెంట్ అధికారి, స్థానిక ఓటర్లతో పరిచయం ఉన్న వ్యక్తి మరియు సాధారణంగా అదే పోలింగ్ ప్రాంతంలోని ఓటరు, అతను తన స్థానిక జ్ఞానాన్ని ఉపయోగించి జాబితాను నవీకరించడంలో సహాయం చేస్తారు. వాస్తవానికి,(బిఎల్ఓ) అనేది భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) యొక్క గ్రాస్-రూట్ స్థాయిలో ప్రతినిధి, వారు రోల్ సవరణ ప్రక్రియలో మరియు అతనికి / ఆమెకి కేటాయించిన పోలింగ్ ప్రాంతానికి సంబంధించిన జాబితాకు సంబంధించి వాస్తవ క్షేత్ర సమాచారాన్ని సేకరించడంలో కీలక పాత్ర పోషిస్తారుఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహచర బి ఎల్ ఓ, పంచాయతీ సెక్రెటరీలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్‌కు భాజపానే భరోసా








**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బనగానపల్లె.**

దేశ భవిష్యత్‌కు భరోసా ఇచ్చే సుస్థిరమైన పాలన భాజపాతోనే సాధ్యమని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. దయాకర్ రెడ్డి అన్నారు. బనగానపల్లె లో గురువారం బనగానపల్లె అసెంబ్లీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. పార్టీ కార్యవర్గ సభ్యులు, నాయకులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.గత 11 ఏళ్లుగా ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువత సహా అన్ని వర్గాలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని తెలిపారు. మౌలిక వసతులు, రహదారులు, జాతీయ రహదారులు, విద్యుత్, డిజిటల్ సేవల విస్తరణతో దేశం కొత్త దశలోకి అడుగుపెట్టిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి విశేష గుర్తింపు లభించిందని, అంతర్జాతీయంగా భారత్ ఆర్థిక, రాజకీయ శక్తిగా ఎదిగిందన్నారు. రాష్ట్రంలో అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పనులు శరవేగంగా సాగుతున్నాయని చెప్పారు. ఈ అభివృద్ధిని ప్రజలకు స్పష్టంగా వివరించే బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. భాజపా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు, జిల్లా కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కెవిపిఎస్ ఉద్యమాలు అభినందనీయం : ఎంపిపి



**పల్లె వెలుగు**

అంబేద్కర్ స్ఫూర్తితో కెవిపిఎస్ చేస్తున్న సామాజిక ఉద్యమాలు అభినందనీయమని ఎంపిపి దండు వెంకటరామరాజు(అర్ధవరం రాము) అన్నారు. గురువారం కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ ముద్రించిన డైరీని సంఘం జిల్లా కార్యదర్శి కె.క్రాంతిబాబు, సహాయ కార్యదర్శి చిన్నం నాగేశ్వరరావు ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ సమాజంలో సామాజిక ఉద్యమం అవసరం ఉందని అన్నారు. అంబేద్కర్ పోరాడి సాధించిన ఓట్లను నిజాయితీగా ఉపయోగించుకున్నప్పుడే సమాజం మారుతుందన్నారు. కెవిపిఎస్ చేసే పోరాటాలకు తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు.

# రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి



**మహానంది, పల్లె వెలుగు**

రైతులు వ్యవసాయంలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి లాభాలు వస్తాయని మార్కాపురం వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్ వి ఎస్ కే. రెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కిషోర్ ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం, ఉద్యాన పరిశోధన స్థానం, గ్రామీణ ఉద్యాన పని అనుభవ 25-26 ముగింపు కార్యక్రమం సందర్భంగా రైతు సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన ఉద్యాన పరిశోధన ప్రదర్శనలు సందర్శకులు, రైతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఆర్ వి ఎస్ కే .రెడ్డి ఆయన మాట్లాడుతూ. మహానంది మండలంలో పండించే సుగంధం అరటికీ జియో టాక్ కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.రైతులు సమగ్ర పంట యాజమాన్య పద్ధతులు పాటించి, సాగులో



నష్టాలు తగ్గించుకోవాలని సూచించారు. అనంతరం ఎరువులు వాడకం, డ్రోన్ టెక్నాలజీ, అరటిలో తెగులు,ఆధునిక సాంకేతికతపై రైతులకు అవగాహన కల్పించారు. మార్కాపురం, అన్నమయ్య జిల్లాల డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థులు వారి అనుభావాలను పంచుకున్నారు. ఈ క్రమంలోనే విద్యార్థులకు నిర్వహించిన అవినీతి నిరోధక చర్యలపై వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మహానంది ఉద్యాన పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం. ఠాగూర్ నాయక్ సర్పంచ్ కందుల వరలక్ష్మి, మండల ఉపాధ్యక్షురాలు కుంచెపు



లక్ష్మీనరసమ్మ, నంద్యాల ఉద్యాన శాఖ అధికారి హరేంద్ర, శాస్త్రవేత్తలు డాక్టర్ దీప్తి, డాక్టర్ హేమాద్రి, అనుభవ రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని ఫిబవరి 12న సార్వతిక సమ్మె-సీఐటీయు

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, 44 కార్మిక చట్టాలను అమలు చెయ్యాలని, మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం యధావిధిగా అమలు చేసి 200రోజులు పని కల్పించి, 600 రూపాయలు కూలి వేతనం ఇవ్వాలని,జి.రాం.జీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న జరిగే సమ్మె ను జయప్రదం చేయడం కోసం సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని మున్సిపల్ కార్మికుల ను రెగ్యులర్ చేయాలని కోరుతూ సమ్మెలో పాల్గొంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నకు అదేవిధంగా సివిల్ సప్లై స్టాక్ పాయింట్ ఇంచార్జి ప్రసాద్ గారికి సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం, సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, వీరితో పాటు మున్సిపల్ యూనియన్ నాయకులు రంగనాథ్, బాలదుర్గన్న, రామాంజనేయులు, సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు గోపాల్ లతోపాటు కార్మికులు పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు 10 లక్షల కోట్లకు పైగా రాయితీలను ఇచ్చి పేద ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాలను పూర్తిగా





విస్మరించిందని ముఖ్యంగా బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా కుదింపు చేసి పరిశ్రమల యాజమాన్లకు కార్మికులను నయా బానిసలుగా చేసే విధంగా నాలుగు లేబర్ కోర్స్ ఉన్నాయని వాటి వలన కార్మికులకు ఎలాంటి ఉపయోగం లేదని ముఖ్యంగా సమ్మె చేసే హక్కు కోల్పోవడం జరుగుతుందని, యాజమాన్లు ఇచ్చింది తీసుకోవాలి అదనంగా పని గంటలు పెంచేలా వేతనాలను యాజమాన్ల కు నచ్చే రీతిలో ఇచ్చే పద్ధతిని అవలంబిస్తుందని తెలిపారు . యాజమాన్లకు నచ్చకపోతే కార్మికులను ఉద్యోగం నుండి తొలగించవచ్చని కార్మిక శాఖ కూడా ఏమి చేయలేదని వారికి ఎలాంటి అధికారాలు లేకుండా చేసిందని కార్మికులను రోబోలుగా చిత్రించే ప్రయత్నం చేస్తుందని చెప్పారు . ప్రపంచ దేశాలు సైతం ఎనిమిది గంటల పని విధానాన్ని అనుసరిస్తుంటే మన దేశంలోని కార్మికులు మాత్రం 13 గంటలు పాటు పనిచేయాలని చట్టాన్ని తీసుకురావడం చాలా దుర్మార్గమని అన్నారు . ఈ చట్టం ద్వారా కార్మికులు మరింతగా నష్టపోయి జీవచ్ఛవాలుగా మిగిలే అవకాశం ఉందని అన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ & ఔట్సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని, కనీస వేతనాలను అమలు చేయాలని,గత ప్రభుత్వ హయంలో చేసిన సమ్మె కాల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సివిల్ సప్లై హమాలీ కార్మికులకు పెండింగ్లో పి ఎఫ్ కోర్టు కేసులను వెంటనే పరిష్కారం చెయ్యాలని,ప్రతి సంవత్సరం రెగ్యులర్గా ధరల కు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనడం జరుగుతుందని వెంటనే ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.

# సహనం, సాధన, క్రమశిక్షణ విజయానికి స్ఫూర్తి : ఎస్పి

**పల్లె వెలుగు**

సాహసం, సాధన, క్రమశిక్షణ విజయానికి స్ఫూర్తి అని జిల్లా ఎస్పి ఎస్వి మాధవరెడ్డి అన్నారు. ఇంటర్ పరీక్షలు రాయడానికి హాజరయ్యే విద్యార్థుల్లో మనోధైర్యం నింపి, అధిక మార్కులను సాధించడానికి కావాల్సిన మెలుకువలను తెలుపుతూ పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలో ఎస్పి అవగాహన కల్పించారు. 'విజయానికి సోపానం' అన్న బృహత్కర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, భాస్కర్, వాసవి, వేదాంత, ఆర్కె జూనియర్ కళాశాలల విద్యార్థులతో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం గరువారం పట్టణ సిఐ వెంకటరావు 'స్ఫూర్తి విజయానికి సోపానం" అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్పి మాట్లాడుతూ, పరీక్షలకు సిద్ధమయ్యే ప్రతి విద్యార్థి ప్రణాళికతో చదవాలన్నారు. పరీక్ష రాయడానికి సాధన ఎంత అవసరమో రాసేటప్పుడు ప్రదర్శన కూడా అంతే అవసరం అన్నారు. అలాగే మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, చరవాణిని మంచికే తప్ప చెడు మార్గాలకు ఉపయోగించరాదని తెలిపారు. విద్యార్థులంతా మంచిగా, సరైన ప్రణాళికతో చదివి, మంచి మార్కులు సాధించి, తల్లిదండ్రులకు, జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని ఆకాక్షించారు. అదనపు ఎస్పీ వెంకటేశ్వరరావు మాట్లాడతూ తన స్వీయ అనుభవాన్ని విద్యార్దులతో పంచుకొని, విజయాలు, అపజయాలు ఏదైనా స్వీకరించే తత్వం ఏర్పరుచుకోవాలన్నారు. ఎఎస్పి మనీషారెడ్డి మాట్లాడుతూ మీనమ్మకండ. మీ విజయానికి నాంది అని, మిమ్మల్ని మీరు నమ్ముకుంటే ఉన్నతమైన లక్ష్యాలు చేరవచ్చని, అలాగే మొబైల్ వాడే ప్రతి ఒక్కరూ వాటిని మంచికోసం తప్ప చేడుకోసం వాడొద్దని సూచించారు. మోటివేషన్ స్పీకర్లు చంద్ర శేఖర్, అలజంగి ఉదరు కుమార్ విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపి ఏవిధంగా చదవాలి, ఎలా చదివితే గుర్తువుంటుందనే విషయాలు తెలిపారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులను అందజేసి, సభా వేదికపై ఉన్న అతిథులకు, అధ్యాపకులకు శాలువాతో సత్కరించారు. జిల్లా ఇంటర్మీడియట్ అధికారి నాగేశ్వరరావు, ఎస్పైలు ప్రయోగమూర్తి, అధ్యాపకులు, కళాశాలల విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అవోపా ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ









**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 29, పల్లె వెలుగు**

ఆళ్లగడ్డ ఆవోపా మహిళా విభాగం సేవానిధి కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. గురువారం సేవాసదన్ లో స్వర్గీయ టంగుటూరు సుబ్బయ్య జ్ఞాపకార్ధము ఆయన కుటుంబ సభ్యులు సునంద, సత్యనారాయణ 120 మంది మునిసిపల్ పారిశుధ్య కార్మికులకు సుమారు 30 వేల విలువ గల దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆర్ టి సి డి ఎం సుబ్రహ్మణ్యం, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి లుహాజరై దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పేదలకు సేవలు అందించడం ఆదర్శమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవోపా అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, సెక్రటరీ గోవిందరాజు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పీడీ, సిడిపిఒలకు అంగన్వాడీల సమ్మె నోటీసు



**విజయనగరం టౌన్ పల్లె వెలుగు:**

ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లంతా పాల్గొంటున్నా మని తెలియ జేస్తూ స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.విమలారాణికి, అర్బన్ ప్రాజెక్ట్ సిడిపిఒ ఆర్.సత్యవతికి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బి పైడ్రాజు, ఎస్ అనసూయ, సిఐటియు జిల్లా కోశాధికారి ఎ.జగన్మోహన్రావు మాట్లాడుతూ అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన్ నాలుగు లేబర్ కోడ్స్ ను, విద్యుత్ సవరణ, విత్తన సవరణ బిల్లు లను, ఉపాధి హామీ చట్టంలో మార్పులను వ్యతిరేకిస్తున్నామన్నారు. ఐసిడిఎస్ను సంస్థాగతీకరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో కేటాయింపులు పెంచాలని, అంగన్వాడీ వర్కర్లను హెల్పర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26,000, గ్రాట్యూటీ, పెన్షన్ తో కూడిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనేపథ్యంలో చేపట్టే సమ్మెలో పాల్గొంటామని తెలిపారు. నోటీసు ఇచ్చిన వారిలో విజయనగరం అర్బన్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు సునీత, ప్రభ, నాయకులు కరుణ,వర లక్ష్మి పాల్గొన్నారు.

# తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి తీవ్ర విమర్శలు









**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 29**

వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ జరిగిందని సిట్ నివేదిక స్పష్టంగా నిర్ధారించడంతో, వైకాపా నాయకులు చేసిన మహా కుంభకోణం బట్టబయలైంది అని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ కేంద్రంలో అన్నమయ్య సర్కిల్లోని శ్రీ వెంకటసాయి దేవాలయానికి నాయకులు, మహిళలతో కలిసి ర్యాలీగా వెళ్లి స్థానిక భక్తులు, పూజారులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి ఈ కుంభకోణాన్ని తీవ్రంగా ఖండించారు.ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ లిపాలు లేకుండా నెయ్యి తయారు చేయడం, నెయ్యిలో కల్తీ చేయడం, ఆ కల్తీ నెయ్యితోనే స్వామివారి ప్రసాదాలు తయారు చేసిన విషయం సిట్ దర్యాప్తు, చార్జిషీట్ల ద్వారా పూర్తిగా బట్టబయలైందన్నారు.వైసీపీ పాలనలో టీటీడీ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి, కల్తీకి రహదారి నిర్మించారని విచిత్రమైన కంపెనీలకు ఎటువంటి సరైన విచారణ లేకుండా టెండర్లు కట్టబెట్టారని ఆరోపించారు.ఈ కుంభకోణంలో రూ.235 కోట్ల శ్రీవారి నిధులు దుర్వినియోగం అయ్యాయని, తప్పు లేదని చెప్పేవారు ఎందుకు చాత్అఎఅజూఫ్శీతీఎ దీుఅశ్రీ కోసం కోర్టుకు వెళ్లారు కల్తీ నెయ్యి విషయమై ఎవరు మాట్లాడకూడదని కోర్టు ఆదేశాలు ఎందుకు తెచ్చుకున్నారు? బ్యాంకు ఖాతాల వివరాలు ఇవ్వడానికి ఎందుకు నిరాకరించారు? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.వైసీపీ పాలనలో మొత్తం 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేయగా, అందులో 60 లక్షల కిలోల కల్తీ నెయ్యితో 20.01 కోట్ల శ్రీవారి లడ్డూలు మరియు ఇతర ప్రసాదాలు తయారు చేయడం మహాపాపమని అన్నారు. వైసీపీ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికైనా కళ్లు తెరవాలని ప్రజలు అన్నీ గమనించి వారిని 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు. ఇప్పటికైనా కల్తీగాళ్లు తమ తప్పును గుర్తించి శ్రీవారిని క్షమాపణ కోరితే మంచిదని, లేకపోతే ఈ పాపానికి నిష్కృతి లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ , మూడు మండలాలు మరియు పట్టణ కమిటీ సభ్యులు, రాష్ట్ర కుర్నీ కార్పొరేషన్ చైర్మన్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, ఏఎంసీ చైర్మన్,సభ్యులు, క్లస్టర్ ఇన్చార్జీలు, గ్రామ & వార్డు నాయకులు, మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తాం: పల్లా

**గాజువాక పల్లె వెలుగు:**



నియోజకవర్గ పరిధిలో పెండింగ్లో ఉన్న పనులను దశలవారీగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. జివిఎంసి 71వ వార్డు పరిధి సుందరయ్యకాలనీలో రూ. 1.57 కోట్లతో చేపట్టనున్న రోడ్లు, కాలువల నిర్మాణానికి కార్పొరేటర్ రాజాన రామారావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి అన్నది కాగితాలకే పరిమితమైందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలైన తాగునీరు, విద్యుత్, వీధి రోడ్లు, కాలువలు, కల్వర్టులతో పాటు గెడ్డలను ఆధునీకరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, కూటమి నాయకులు పప్పు రాజారావు, శంకరరావు, రొంగలి లక్ష్మినాయుడు, నక్కా రాజారావు, ప్రతాపరావు, శ్రీనివాసరావు, పెతకంశెట్టి జగన్, కరణం కనకారావు, గుంట సూర్య నారాయణ పాల్గొన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
శుక్రవారం 30- 2026

# డ్రగ్స్, గంజాయిపై విస్తృత తనిఖీలు చేపట్టాలి : కలెక్టర్



**పల్లె వెలుగు జనవరి 29**

జిల్లాలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణకు విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టరు డాక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రవాణా నివారణకు పోలీసు, ఫారెస్ట్, ఎక్సైజ్ శాఖలతో జాయింటు ఆపరేషను నిర్వహించాలని తెలిపారు. బస్సులు, రైల్వే స్టేషన్లలో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాల రవాణా, విక్రయం, సరఫరా చేసేవారికి శిక్షలు పడేలా కట్టుదిట్టమైన ఆధారాలు సమకూర్చాలని అన్నారు. అటవీ ప్రాంతం ద్వారా జరిగే రవాణాకు అటవీశాఖ అడ్డుకట్ట వేయాలని ఆయన సూచించారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, గంజాయి, ఇతర మత్తు పదార్థాల చెడు ప్రభావాలను వివరించాలని ఆయన ఆదేశించారు. విద్యా సంస్థల వద్ద కూడా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రతి 3,6,12 మాసాల ప్రగతి నివేదికను సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఇంటర్ బోర్డు డ్రగ్స్, గంజాయి వినియోగంపై చేపట్టిన అవగాహనా కార్యక్రమాలు బాగున్నాయని కలెక్టర్ అభినందించారు. శాఖల వారీగా అవగాహన కార్యక్రమాలను రీల్స్ రూపంలో చేసి, వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ద్వారా ఇంకా ఎక్కువగా మందికి వీటిపై అవగాహన కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో డ్రగ్స్, గంజాయి వినియోగిస్తున్న వారి వివరాలను సేకరించాలని డి-అడిక్షన్ సెంటర్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. విద్యా సంస్థల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల ప్రభావం పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యా సంస్థల దగ్గరలో ఉన్న మద్యం దుకాణాలను తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరిపే షాపులను మూసివేయించాలని అధికారులు కలెక్టర్ ఆదేశించారు. ఎస్‌పి ఎస్.వి మాధవ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది గంజాయి, డ్రగ్స్ అరికట్టడంలో మంచి పురోగతి సాధించామన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో యాక్షన్ ప్లాన్ తయారు చేసి, అన్ని ప్రభుత్వ శాఖల సహకారంతో గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. జిల్లా మీదుగా రవాణా జరుగకుండా అన్ని శాఖలు చర్యలు చేపట్టాలని తెలిపారు. మారుమూల అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు చేయకుండా అటవీశాఖ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమావేశంలో జెసి సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి, ఎఎస్‌పి మనీషా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పావని, ఐసిడిఎస్ పీడీ టి.కనకదుర్గ, సోషల్ వెల్ఫేర్ అధికారి, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి టి.దుర్గా ప్రసాద్, ప్రజా రవాణాధికారి ఎస్.లక్ష్మణ రావు, గిరిజన సంక్షేమ శాఖ డిడి ఎ.విజయశాంతి, బిసి వెల్ఫేర్ అధికారి ఇ.అప్పన్న, ఇంటర్ బోర్డు అధికారి ఎస్. రమణ ప్రసాద్, స్కూల్ ఎడ్యుకేషన్ అధికారి ఎం.రామజ్యోతి, సాలూరు మున్సిపల్ మేనేజర్ శివ ప్రసాద్, కార్మిక శాఖ ఎసిఎల్. సువర్ణ, అప్ హోల్డ్ జిల్లా కో ఆర్డినేటర్ బి. సత్యనారాయణ, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.డ్రగ్స్, గంజాయి వినియోగంపై సమాచారం ఇచ్చిన వారికి ప్రోత్సాహక బహుమతిజిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్, గంజాయి అమ్ముతున్న, కొంటున్న లేదా ఉపయోగిస్తున్న వారి సమాచారం ఇచ్చిన వారికి నగదు బహుమతి అందిస్తామని జిల్లా కలెక్టర్ ప్రభాకర రెడ్డి తెలిపారు. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వాడుతున్నట్టు సమాచారం ఉంటే వారి వివరాలను 1972కు ఫోన్ చేసి చెప్పాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, వారికి మంచి నగదు బహుమతి అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని కలెక్టర్ ప్రభాకర రెడ్డి తెలిపారు. రోడ్డు భద్రతా వారోత్సవాలు ప్రజల్లో అవగాహన పెంపొందించేలా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నెలరోజుల పాటు జిల్లా వ్యాప్తంగా రహదారి భద్రత ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. దీనికి సంబందించి ఎన్ సిసి, ఎన్ఎస్ఎస్ వారి సేవలను వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో సుమారు 17 బ్లాక్ స్పాట్స్ ను గుర్తించడం జరిగిందని, ఆయా ప్రదేశాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులు చెప్పగా, ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు ప్రమాదం జరిగితే 48గంటల్లోగా ప్రమాదానికి సంబంధించిన పోలీస్ రిపోర్ట్‌ను ప్రభుత్వానికి సమర్పిస్తే, ప్రభుత్వం రూ. లక్షా 50వేలు నష్ట పరిహారం అందజేస్తుందన్నారు.గంజాయి వినియోగంపై సమాచారం ఇచ్చిన వారికి ప్రోత్సాహక బహుమతిజిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్, గంజాయి అమ్ముతున్న, కొంటున్న లేదా ఉపయోగిస్తున్న వారి సమాచారం ఇచ్చిన వారికి నగదు బహుమతి అందిస్తామని జిల్లా కలెక్టర్ ప్రభాకర రెడ్డి తెలిపారు. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వాడుతున్నట్టు సమాచారం ఉంటే వారి వివరాలను 1972కు ఫోన్ చేసి చెప్పాలన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వాడకంపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, ప్రతి వాహనదారుడు రైడర్ బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించే వారికి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ముఖ్య రహదారుల వద్ద స్పీడ్ బ్రేకర్లు, ట్రాఫిక్ సిగల్స్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రమాదాల హాట్‌స్పాట్ల వద్ద సిసి కెమెరా పర్యవేక్షణను పెంచాలని తెలిపారు.

# ఫిబ్రవరి 5 రాయలసీమలో నీటి హక్కుల కోసం







## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జల పోరాట దీక్ష

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 29**

కర్నూలు రాయలసీమలో సాగునీటి మరియు తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫిబ్రవరి 5న పోతిరెడ్డిపాడు వద్ద జల పోరాట దీక్షను చేపట్టనుంది. పార్టీ నేతల ప్రకారం, కూటమి ప్రభుత్వం రాయలసీమకు జీవనాధారమైన నీటిని సరఫరా చేయడంలో నిర్లక్ష్యం చూపుతోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ రాయలసీమకు నీటిని అందించే ప్రధాన కేంద్రంగా ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా హంద్రీనీవా, గాలేరునాగారి, తెలుగుగంగ, సంగమేశ్వర, వెలుగొండ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులు నడుస్తాయి. ప్రాజెక్టులు నిలిపివేయబడటంతో రైతులు పంటల సాగులో, గ్రామీణులు తాగునీటిలో, పట్టణవాసులు జీవన అవసరాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కేంద్రరాష్ట్ర సమన్వయం లోపం, నిధుల జాప్యం, ప్రాజెక్టులు పూర్తి సామర్థ్యంతో పనిచేయకపోవడం, మరియు రాజకీయ ప్రయోజనాల కోసం తీసుకుంటున్న నిర్ణయాలు. కార్యక్రమంలో కర్నూలు ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి , శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి , ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ శ్రీ గంగుల ప్రభాకర్ రెడ్డి , మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక ఆలూరు శాసన సభ్యులు బూసినె విరుపాక్షి , బనగానపల్లె మాజీ శాసన సభ్యులు కాటసాని రామి రెడ్డి , జడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జి డా. ఆదిమూలపు సతీష్ నందికొట్కూరు ఇంచార్జి డా. దారా సుధీర్ తదితరులు పాల్గొంటారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ దీక్ష ద్వారా రాయలసీమ ప్రజల నీటి హక్కులను గౌరవించేందుకు, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని సవాల్ చేయనుంది. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలను కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని పార్టీకి చెందిన నేతలు పిలుపునిస్తారు.

# ఏకంగా కీసర సి ఐ ఆంజనేయులు పేరు చెప్పి మహిళను మోసం చేసిన సైబర్ నేరగాళ్లు








**పల్లె వెలుగు దినపత్రిక .29**

కీసర పోలీసు స్టేషన్ పరిధిలో సైబర్ క్రైమ్,రాంపల్లి గ్రామంలో. ఆర్.ఎల్.నగర్ కు చెందిన కూరెళ్ళి సూర్యకళారెడ్డి (46) అనే మహిళకు కీసర సీఐ ఆంజనేయులు స్నేహితులమని చెప్పి ఫోన్ చేసి తక్కువ ధరకు ఫర్నిచర్ అమ్ముతామని నమ్మబలికి ఫోన్ పే ద్వారా 71,500 రూపాయలు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు, సైబర్ క్రైమ్ పోలీసులకు పిర్యాదు చేసిన బాధితురాలు.సైబర్ నేరగాళ్లు సర్దార్, అంకేష్ జాదవ్ అనే పేర్లతో ఫోన్ చేసి ఆర్మీ ఆఫీసర్ సంతోష్ కుమార్ సీఆర్పీఎఫ్ చార్మినార్ నుండి బదిలీపై వెళుతున్నాడని చెప్పి ఫ్రిడ్జ్, కూలర్, ఏసీలు, ఫర్నిచర్ తదితర వస్తు సామాగ్రిని తక్కువ ధరకే అమ్ముతామని నమ్మబలికి కీసర సీఐ మీ నెంబర్ ఇచ్చాడని ఫోన్ చేసి ఒకసారి 30 వేలు, మరో సారి 41,500 రూపాయలు కాజేశారు.ఈ డబ్బులు ఫోన్ ద్వారా పంపించాను తర్వాత నిందితులు ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు సూర్యకళ లబోదిబోమంటూ కీసర, పోలీసులు మరియూ సైబర్ క్రైమ్ పోలీసులకు పిర్యాదు చేశారు.

# వైయస్ జగన్‌ను కలిసిన జయ మనోజ్ రెడ్డి





**పార్టీ కార్యకర్తల పరిస్థితులపై పై సుదీర్ఘ చర్చ.**
**పార్టీ కార్యకర్తల భవిష్యత్తు, భద్రత పై చర్చ.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు ఆదోని నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి తనయుడు వై జయమనోజ్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కలుసుకుని, ఎన్నో ఇబ్బందులు, ఒత్తిడులు ఎదుర్కొంటూ కూడా పార్టీకి అండగా నిలుస్తూ, నాయకత్వంపై అచంచల విశ్వాసంతో పనిచేస్తున్న ఆదోని నియోజకవర్గ కార్యకర్తల పరిస్థితిని వివరించారు.పార్టీ కోసం త్యాగాలు చేస్తూ, ప్రతి పోరాటంలో ముందుండే కార్యకర్తల భవిష్యత్తు, భద్రత, గౌరవం దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించి, కార్యకర్తలకు ధైర్యం,దిశానిర్దేశం ఇచ్చే విలువైన సలహాలు, మార్గదర్శక సూచనలు పొందడం జరిగింది.

# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవంలో బైక్ ర్యాలీ

## -హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమాలు పాటించాలి

**(పల్లె వెలుగు):**

37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం సందర్భంగా “అరైవ్అలైవ్” నినాదంతో నిర్వహించిన బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కరీంనగర్‌లో ప్రారంభించారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలమ్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో జరిగే ఎక్కువ మరణాలు నివారించదగినవేనని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.వేగం నియంత్రణ, లేన్ క్రమశిక్షణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రజలు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.



# గణ రాజ్యమా? గణతంత్రమా?









**(పల్లె వెలుగు):**
భారత రాజ్యాంగం మన రిపబ్లిక్‌ను గణ రాజ్యంగా పేర్కొంది. భారత పౌరుల పాస్‌పోర్ట్‌లో కూడా గణరాజ్యం అనే ఉంటుంది. అయితే మన రిపబ్లిక్ డే (జనవరి 26)ను అధికారికంగా భారత గణతంత్ర దినోత్సవంగా పిలవడం ఆనవాయితీగా ఉంది. ఇదొక చిన్న వ్యత్యాసం మాత్రమేనని మీరు భావించవచ్చు. బహుశా, అజాగ్రత్త వల్ల సంభవించిన అనాలోచిత తప్పిదంగా మీరు ఉపేక్షిస్తుండవచ్చు. ఒక సూక్ష్మమైన తేడాగా మీరు పరిగణిస్తుండవచ్చు. మన ప్రజాస్వామ్య వర్తమానం, భవితవ్యం గురించి నేను హిందీలో రాసిన పుస్తకం శీర్షిక 'గణరాజ్య కా స్వధర్మ్'. ఆ శీర్షిక 'గణతంత్ర కా స్వధర్మ్'గా ఉండాలని ప్రచురణకర్త ప్రతిపాదించారు. అయితే నేను పెట్టిన శీర్షికను మార్చవద్దని గట్టిగా చెప్పినప్పుడు ఆయన అభిప్రాయాలు పైన ప్రస్తావితమయినట్టుగా ఉన్నాయని నాకు అర్థమయింది. ఇది చాలా చిన్న తేడాగా కనిపిస్తుండవచ్చు గానీ ఆ స్వల్ప భేదాన్ని లోతుగా శోధించవలసి ఉన్నది. ఎందుకంటే గణతంత్రం, గణరాజ్యం అనేవి రెండు విభిన్న భావనలు. ఆ రెండిటికీ ఆంగ్లంలో ఒకే ఒక్క పదం ఉన్నది. ఆ మాట 'రిపబ్లిక్'. బాగా సుపరిచితమైన, ఆధిపత్య భావన అయిన గణతంత్రం నుంచి గణరాజ్యం భావనను వేరు చేయవలసిన అవసరమున్నది. అలా వేరు చేసినప్పుడే గణరాజ్యం భావనలో ఉన్న విశిష్ట అర్థాలను విశదం చేసుకోగలుగుతాము. మరీ ముఖ్యంగా మన గణరాజ్యం భావన కోల్పోయిన ఆ అర్థాలను మనం తిరిగి సాధించుకోగలుగుతాము. తద్వారా ఇప్పుడు మన ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని సమర్థంగా ఎదుర్కోగలుగుతాము. భారత గణ రాజ్యాన్ని సమున్నతం చేసుకునేందుకు ఇది అత్యవసరం..నేడు వాడుకలో ఉన్న ఈ రెండు పదాలలో ఒకటి తప్పు అని నేను సూచించడం లేదు. ఈ రోజుల్లోని నాయకుల వలే కాకుండా మన రాజ్యాంగ నిర్మాతలు, మన రిపబ్లిక్ తొలి సంరక్షకులు తాము ఉపయోగించే పదాల విషయంలో చాలా జాగ్రత్తగా, వివేచనాయుతంగా ఉండేవారు. జనవరి 26ను గణరాజ్య దినోత్సవంగా కాకుండా గణతంత్ర దినోత్సవంగా వారు పిలవడానికి సహేతుకమైన కారణాలు ఉండివుంటాయి. ఆ రెండు పదాలలో ఒకటి రెండో దాని కంటే మరింత ప్రామాణికమైనదని నేను చెప్పడం లేదు. నిజానికి గణతంత్రం, గణరాజ్యం అనే పదాలు ఇటీవలి కాలానివి (19 లేదా 20వ శతాబ్దానివి)అని సంస్కృత భాషా కోవిదులు చెబుతుంటారు. పురాతన భారతదేశంలో రిపబ్లిక్‌లను 'గణరాజ్య' లేదా 'గణతంత్ర' అని కాకుండా 'గణ' లేదా 'సంఘ' అని మాత్రమే పిలిచేవారు. ఈ పదాలకు చారిత్రక వాస్తవాలు అయిన ప్రాచీన భారత 'గణాల'కు మధ్య ఒక ప్రత్యక్ష సంబంధమున్నదని నేను వాదించడం లేదు. ఆ పురాతన రాజకీయ నిర్మాణాలను ఆధునిక ప్రజాస్వామిక గణ రాజ్యాలతో పోల్చవద్దని చరిత్రకారులు హెచ్చరిస్తున్నారు. బుద్ధుడి కాలంలోని వైశాలి, లిచ్ఛవీ గణ రాజ్యాలు వంశపారంపర్య కులీన పాలనా వ్యవస్థలే గానీ మనం అర్థం చేసుకునే ఆధునిక ప్రజాస్వామ్యాలు కానే కావు. చెప్పవచ్చినదేమిటంటే గణతంత్రం, గణరాజ్యం భావనల మధ్య వ్యత్యాసాన్ని గుర్తించి, వాటి ప్రత్యేకతలను, అవి పురిగొల్పే భిన్న రాజకీయ సంభావ్యతలను అర్థం చేసుకుని, మన ప్రజాస్వామ్య వర్తమాన సమస్యలను అధిగమించేందుకు స్ఫూర్తి పొందాలి. గణతంత్రం అనేది ఒక రిపబ్లిక్‌కు ఉన్న ప్రతికూల, సంకుచిత అర్థాన్ని సూచిస్తుంది. రాజ్యాధిపతిగా ఉండే వ్యక్తి జన్మహక్కు ద్వారా నిర్ణయింపబడని ప్రభుత్వ వ్యవస్థ ఉన్న దేశం గణతంత్ర రాజ్యమని రాజనీతి శాస్త్ర పాఠ్యగ్రంథాలు మనకు చెబుతాయి. బ్రిటన్‌ను రాజు/ రాణి పరిపాలిస్తుంటారు. కనుక అది రిపబ్లిక్ కాదు. నేపాల్ రాచరికాన్ని రద్దు చేసింది. అది ఇప్పుడు ఒక రిపబ్లిక్. చాలా తక్కువగా ఉన్న నామమాత్ర రాచరికాలను మినహాయిస్తే ఇప్పుడు ప్రతి దేశమూ ఒక ప్రజాస్వామిక లేదా మరో తరహా రిపబ్లిక్‌గా ఉన్నది. గణతంత్రను కొన్నిసార్లు ఒక విశాల అర్థంలో వాడుతుంటారు. కేవలం రాచరికం లేకపోవడం అనే రాజకీయ వాస్తవాన్నే కాకుండా ప్రజా సార్వభౌమత్వ వ్యవస్థను సూచించేందుకు కూడా దాన్ని ఉపయోగిస్తారు. ప్రజా సార్వభౌమత్వానికి ప్రాతిపదిక అయిన ఎన్నికల ప్రజాస్వామ్య సంస్థాగత నిర్మాణాలను వివరించేందుకు గణతంత్ర భావనను ఉపయోగిస్తారు. ఈ విశాల అర్థంలో గణతంత్ర, లోక్‌తంత్ర లేదా ఎన్నికల ప్రజాస్వామ్యానికి ఒక పర్యాయపదం. అయితే ఇదొక అలంకారిక వ్యక్తీకరణగా మిగిలిపోతోంది. మన రాజకీయ భావనాశక్తి వికాసానికి దోహదం చేసేదిగా ఉండడం లేదు. గణతంత్రకు భిన్నంగా గణరాజ్యం మనలను ఒక రిపబ్లిక్ భావనలో ఉన్న సానుకూల, అభ్యుదయాత్మక భావాలు, ఆశయాలకు తీసుకువెళ్తుంది. ఈ ప్రకారం గణరాజ్యం ఒక సాధారణ రాజకీయ వ్యవస్థ. ఈ వ్యవస్థలో సంఘం అంటే కేవలం వ్యక్తుల సముదాయం కాదు, సమానుల సమాజం. తమ సమష్టి వ్యవహారాల నిర్వహణకు స్వంత నిబంధనలను, ఒక విశిష్ట ధర్మాన్ని రూపొందించుకునే సమానుల సమాజం. పౌర ధర్మాలను పెంపొందించడం ద్వారా అది ఆ విశిష్ట ధర్మాన్ని స్థిరపరుస్తుంది. పాలకులను జవాబుదారీగా చేయడం ద్వారా ప్రజలు సమష్టి సంకల్పంతో ఆ ధర్మాన్ని అమలుపరుస్తారు. ప్రజలు కేవలం అధికారానికి మూలం మాత్రమే కాదు, దాన్ని సక్రమంగా ఉపయోగించేలా నియంత్రించే, ప్రభావితం చేసే శక్తులు కూడా. పౌర ధర్మం, స్వపరిపాలన, ఏకపక్ష అధికారం నుంచి స్వేచ్ఛ సమానుల సమాజం లక్ష్యంగా ఉంటుంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే ప్రజా సార్వభౌమాధికారమే ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. యూరోపియన్ 'రిపబ్లికనిజం' సంప్రదాయాలు ప్రజా సౌర్వభౌమత్వానికి నిబద్ధమైనవి. ఇటీవలి సంవత్సరాలలో పాశ్చాత్య రాజనీతి చింతనలో ఒక మౌలిక మార్పు చోటుచేసుకున్నది. దీని ప్రకారం గణరాజ్యం అంటే రాజరికం లేకపోవడం మాత్రమే కాదు, ఎలాంటి ఆధిపత్యాలు లేని వ్యవస్థ. క్రియాశీల పౌరసత్వానికి ప్రాధాన్యమిస్తూ ఆధిపత్యం లేని స్వేచ్ఛ వర్ధిల్లేదే గణరాజ్యం అని ఈ నవీన రాజకీయ చింతన స్పష్టం చేసింది. గణరాజ్యం గురించిన ఈ పాశ్చాత్య భావనే భారత జాతీయోద్యమం సమర్థించిన గణరాజ్య భావన కూడా. అధికారం ఒక వ్యక్తిలో కేంద్రీకృతం కాకుండా సమాన భాగస్వాముల మధ్య పంచుకోబడే భాగస్వామ్య సార్వభౌమత్వాన్ని సూచించే పురాతన పాళీ వ్యక్తీకరణ 'సమన్న రాజ్య' ఈ నవీన గణరాజ్య భావనకు సన్నిహితంగా ఉన్నది. ఆధునిక వాడుకలో మన 'జన్ గణ్ మన్' భారతీయ గణరాజ్య భావనా స్ఫూర్తిని వ్యక్తీకరిస్తుంది. జన్ అంటే ప్రజలు సార్వభౌమత్వాధికారానికి మూలాధారాలు. ప్రతి ఒక్కరూ సమానులుగా నిర్ణయాలు తీసుకునే ఒక రాజకీయ సమాజంగా ప్రజలు సంఘటితమవడం 'గణ్'కు అవసరం. 'మన్' అనేది సామూహిక నైతిక మనస్సాక్షి. ఇది కేవలం ఒక నిర్దిష్ట సమయంలో ప్రచలితంగా ఉండే ప్రజాభిప్రాయం మాత్రమే కాకుండా ప్రజలు అన్ని వేళలా ఆమోదించి అనుసరించే నైతిక ఆదర్శాలను తెలియజేస్తుంది. ఇవి భారత రాజ్యాంగ విశిష్టతను వెల్లడిస్తాయి. ఈ భారతీయ గణరాజ్య భావన అనివార్యంగా ఒక ప్రశ్నకు దారితీస్తోంది: భారత్ గణరాజ్యాన్ని (రిపబ్లిక్ ఆఫ్ ఇండియా) విశిష్టంగా తీర్చిదిద్దుతున్న నైతిక ఆదర్శాలు ఏమిటి? ఈ ప్రశ్నకు సమాధానం భారత రాజ్యాంగ పీఠిక. ప్రాచీన భారతీయ నాగరికతా విలువలను ఆధునిక రాజ్యాంగ సూత్రాలతో కలగలిపి భారత గణరాజ్యం ఒక శక్తిమంతమైన, వైవిధ్యమైన, సమ్మిళిత ప్రజాస్వామ్యంగా ఉండేలా మన రాజ్యాంగ పీఠిక నిర్దేశించింది. అయితే భారత రాజ్యాంగం ఇప్పుడు పలు విధాలా తీవ్ర దాడులకు గురవుతున్న వాస్తవాన్ని విస్మరించలేము, విస్మరించకూడదు. భారత రాజ్యాంగ విలువలను మనం ఎందుకు విశ్వసించాలి? అన్న ప్రశ్నను మనకు మనం వేసుకోవాలి. ఈ ప్రశ్నకు సమాధానం రాజ్యాంగసభ చర్చలు, సమాలోచనల ఆవలకు వెళుతుంది. ఎందుకంటే మన రాజ్యాంగం కేవలం 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులలో లిఖితమైనది కాదు. అది కనీసం వంద సంవత్సరాలుగా జరిగిన జాతి నిర్మాణ ప్రయత్నాల పరాకాష్ఠ. స్వాతంత్ర్య పోరాటాలు, శాసన ప్రయోగాలు, భారత రాజ్య స్వభావం గురించి జాతీయోద్యమ నాయకుల మేధో మథనం సమష్టి ఫలితమది. బ్రిటిష్ వలసపాలన నుంచి భారత్‌కు స్వాతంత్ర్యాన్ని సాధించడం మాత్రమే భారత జాతీయోద్యమ ధ్యేయం కాదు. పురానవ దేశమైన భారత్‌ను సమగ్రంగా పునర్నిర్మించడమే మన జాతీయోద్యమ సమున్నత లక్ష్యం. భారత జాతీయవాదం యూరోపియన్ జాతీయవాద సంప్రదాయాలకు అనుకరణ కాదు. భారతీయ నాగరికత వారసత్వం, పాశ్చాత్య ఆధునికతల సమన్వయ పరిణామమది. ఈ సమన్వయంలో సామరస్యమూ ఉన్నది, సంఘర్షణా ఉన్నది. గణరాజ్య భావనకు ప్రాతిపదికగా ఉన్న నైతిక ఆదర్శాలు మన రిపబ్లిక్ స్వధర్మ (స్వభావం)ను వెల్లడించేందుకు మనలను పురిగొల్పుతాయి. ఈ స్వధర్మం తరచూ ఉటంకించబడే 'భారత్ భావన' అని చెప్పి తీరాలి. ఇది మనలను ఒక కఠోర నిర్ధారణకు వచ్చేలా చేస్తోంది: ఇప్పుడు మనం ఎదుర్కొంటున్నది భారత ప్రజాస్వామ్య తిరోగమనం, భారత రాజ్యాంగాన్ని ఛిన్నాభిన్నం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలు మాత్రమే కాదు. మన గణరాజ్యం స్వధర్మం అంటే భారత్ భావనపై జరుగుతున్న ఎడతెగని దాడి. మన గణరాజ్య స్వధర్మాన్ని సంరక్షించుకోవడమే మన అనుదిన కర్తవ్యం కావాలి.

# రాజీనామా చేసి గెలువు ఓడితే రాజకీయ సన్యాసం తీసుకుంటా



## -ప్రభుత్వ దౌర్జన్యాలపై దాస్యం వినయ్ భాస్కర్ తీవ్ర విమర్శలు

**హనుమకొండ, జనవరి 29 (శ్రీకర ఉదయం):**
భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అధికార బలంతో కూల్చివేతలు చేస్తూ ప్రజలను, పార్టీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు.తాను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా ఎప్పుడూ ప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెట్టలేదని, ప్రజల ఆకాంక్షల కోసం పదవులు వదిలి పోరాటాలు చేసిన వ్యక్తినని గుర్తుచేశారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియని, ఎవరివల్ల మొదలై ఎవరివద్ద ఆగిపోదని వ్యాఖ్యానించారు. వరంగల్ భద్రకాళి గుడి పరిసరాల్లో పేదలు వేసుకున్న గుడిసెలు, బీఆర్ఎస్ కార్యకర్తల షాపులు కూల్చడం నీచ సంస్కృతికి నిదర్శనమని విమర్శించారు.పాలన చేతకాక కేవలం రాజకీయ కక్షతో పోలీసులను ఉపయోగించి అక్రమ కేసులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. తాను చదువుకున్నవాడిని, సంస్కారం ఉన్నవాడినని, నీచ పదజాలం వాడనని స్పష్టం చేశారు. దళితబంధు పథకాన్ని దేశంలో ఎక్కడా లేని విధంగా అమలు చేశామని, అందులో అవినీతి జరిగిందని ఆరోపిస్తే నిరూపించాలని సవాల్ విసిరారు. భద్రకాళి చెరువు అభివృద్ధి పేరుతో అక్రమాలు జరిగాయని, పనులు సకాలంలో పూర్తి చేయకపోవడం వల్ల వరదలతో ప్రజలకు తీవ్ర నష్టం జరిగిందని ఆరోపించారు. చివరగా ప్రత్యర్థులను ఉద్దేశించి దాస్యం వినయ్ భాస్కర్ సవాల్ విసిరారు. తాను నియోజకవర్గంలో ఉండకూడదని అనుకుంటే జాతర తర్వాత రాజీనామా చేసి ఎన్నికల్లో గెలవాలని, తాను ఓడిపోతే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రకటించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. వేగం నియంత్రణ, లేన్ క్రమశిక్షణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రజలు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్తలు అనేక ప్రాణాలను కాపాడగలవని పేర్కొన్నారు.అందులో అవినీతి జరిగిందని ఆరోపిస్తే నిరూపించాలని సవాల్ విసిరారు. భద్రకాళి చెరువు అభివృద్ధి పేరుతో అక్రమాలు జరిగాయని, పనులు సకాలంలో పూర్తి చేయకపోవడం వల్ల వరదలతో ప్రజలకు తీవ్ర నష్టం జరిగిందని ఆరోపించారు. చివరగా ప్రత్యర్థులను ఉద్దేశించి దాస్యం వినయ్ భాస్కర్ సవాల్ విసిరారు. తాను నియోజకవర్గంలో ఉండకూడదని అనుకుంటే జాతర తర్వాత రాజీనామా చేసి ఎన్నికల్లో గెలవాలని, తాను ఓడిపోతే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రకటించారు. తమ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే ఊరుకునేది లేదని, కొందరు పోలీసులు మాత్రమే ఇబ్బందులకు గురి చేస్తున్నారని హెచ్చరించారు.

# కన్నుల విందుగా వెంకటేశ్వర కల్యాణం



**(పల్లె వెలుగు):**
మండలంలో చిన్న తిరుపతిగా పేరుగాంచి పవిత్ర నాగావళి నదీ తీరాన స్వయంభూగా వెలసిన తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి కల్యాణం అత్యంత వైభవంగా గురువారం సాయంత్రం 6 గంటలకు పద్మావతి, భూదేవి సహిత వెంకటేశ్వరస్వామి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాల నుంచి భక్తులు అధికంగా పాల్గొన్నారు. ప్రతి ఏటా మాఘశుద్ధ ఏకాదశి (భీష్మ ఏకాదశి)ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో వెంకటేశ్వరస్వామి, పద్మావతి కల్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, ధ్వజారోహణం, వాస్తు- యోగీశ్వరహోమం, విశేషహోమం, శాత్తుమురై తదితర పూజ క్రతువులను నిర్వహించిన ఆనంతరం ఎదురు సన్నాహోత్సవం, తిరువీధి మహోత్సవం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. బ్రహ్మశ్రీ జొన్నాడ భట్టరు హరికృష్ణమాచార్యులు, రేజేటి పార్థసారథి ఆచార్యులు, వీవీ.అప్పలాచార్యులచే శ్రీవెంకటేశ్వరస్వామి, ఉభయ దేవేరుల అంకురార్పణ, మహాసంకల్పం, కన్యాదానం, మాంగళ్యధారణ, పాణిగ్రహణ మహోత్సవంవంటి శాస్త్రోక్తమైన ఘట్టాలతో స్వామివారి కళ్యాణంను కన్నుల వేడుకగా నిర్వహించారు. కల్యాణంలో పాల్గొనే భక్తులకు కంకణాలను, స్వామివారి పూజసామాగ్రిని అర్చకులు అందించారు. పార్వతీపురం, గరుగుబిల్లి, కురుపాం, సాలూరు, వీరఘట్టం తదితర ప్రాంతాల నుంచి స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. కళ్యాణానికి ఆవసరమైన పూజాసామాగ్రిని, స్వామివారిక పట్టువస్త్రాలను, దీక్షా వస్త్రాలను, అమ్మవారికి మాంగళ్యం తదితర సామాగ్రిని భక్తులు, దాతలు, టీటీడీఎస్ టీ కమిటీ సభ్యులు సమకూర్చారు. కల్యాణం సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. కల్యాణంలో ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగధీశ్వరీ దంపతులు, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, ఎంపిపి ఉరిటి రామారావు, స్థానిక సర్పంచ్ ఆవాల సింహచలమమ్మ, నాయకులు అంబటి తవిటినాయుడు, అక్కేన మధుసూదనరావుతో పాటు పలువురు పాల్గొన్నారు. యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బి.శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ ఎం.పకీరునాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు, టీటీడీఎస్ సభ్యులు, సిబ్బంది అవసరమైన ఏర్పాట్లు చేశారు.

# లెప్రసీపై నేటి నుంచి అవగాహన సదస్సులు

**(పల్లె వెలుగు):**
లెప్రసీ పై ప్రతి ఒక్కరికీ అవగాహన తప్పనిసరిగా ఉండాలని జిల్లా రెవిన్యూ అధికారి ఈ. మురళి తెలిపారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు అవగాహనా కార్యక్రమాలను జిల్లా అంతటా నిర్వహించనున్నట్లు తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది వివక్షతను అంతం చేయడం , గౌరవాన్ని కాపాడడం అనే నినాదం తో లెప్రసీ అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. లెప్రసీని ముందుగా గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా చూడవచ్చునని, లక్షణాలు కనిపిస్తే సమీప పిహెచ్‌సిలోని వైద్యుని వద్ద చూపించుకోవాలని, వ్యాధి నిర్ధారణ అయితే ఉచితంగా చికిత్స, మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ వ్యాధి మందులతో నయం అయిపోతుందని అన్నారు. ఈ 14 రోజులు ప్రతి గ్రామంలో, పాఠశాలలో, మున్సిపాలిటీలలో అవ గాహనా సదస్సులు నిర్వహించాలని లైన్ డిపార్టుమెంటు అధికారులకు తెలిపారు. సమావేశంలో డిఎంహెచ్‌ఒ డాక్టర్ జీవన రాణి, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, క్షయ నివారణ అధికారి డాక్టర్ రాణి , జిల్లా పరిషత్ సిఇఒ సత్యనారాయణ, డిఆర్‌డిఎ , మెప్మా అధికారులు పాల్గొన్నారు.లెప్రసీపై అవగాహన కల్పించండి రేగిడి : గ్రామాల్లో జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు లెప్రసీపై అవగాహన కల్పించాలని వైద్యాధికారి డాక్టర్ రీనా చౌదరి తెలిపారు. బూరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, ఆశాలతో గురువారం సమావేశం నిర్వహించి ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో విస్తరణాధికారి రాధాకృష్ణ, పిహెచ్‌ఎన్ సావిత్రి, సూపర్‌వైజర్ సాయికృష్ణ, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పల్లె వెలుగు

శుక్రవారం 30- 2026

## డిప్యూటీ తాసిల్దారుగా వెంకట భరత్



శిరివెళ్ల: (పల్లె వెలుగు)

సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామ యువకుడు పాశం వెంకట భరత్ డిప్యూటీ తాసిల్దార్ ఉద్యోగం సాధించారు.ఏపీపీఎస్సీ గ్రూపు2 ఫలితాల్లో విజయం సాధించి డిప్యూటీ తహశీల్దార్ ఉద్యోగం సాధించడం పట్ల బంధుమిత్రులు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. కోటపాడు గ్రామానికి చెందిన పాశం రామగోపాల్ పాశం ప్రమీల దంపతులకు మారుడు గతంలో వీఆర్వోగా ఉద్యోగం సాధించి ఉద్యోగ వీధులు నచ్చక రిజైన్ చేసి కృషి పట్టుదలతో గ్రూపు 2 సాధించి డిప్యూటీ తాసిల్దారుగా ఎంపిక అయినట్లు పేర్కొన్నారు. డీటీగా ఎంపిక అయిన వెంకట భరత్ సోదరుడు చిత్తూరు జిల్లా కుప్పం రూరల్ సర్కిల్లో సబ్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్నట్లు పాశం రామగోపాల్ పేర్కొన్నారు నేడు వెంకట భరత్ డిటిగా ఉద్యోగం సాధించడం వెనుక తల్లి తండ్రి అన్న వెంకట మోహన్ వదిన మౌనికల ప్రోత్సాహం ఎంతగానో ఉన్నదని వెంకట భరత్ తెలియజేశారు. వీరారెడ్డిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి వరకు చదివి ఇంటర్ మరియు బీటెక్ నంద్యాలలో పూర్తి చేసినట్లు గ్రామీణ స్థాయి విద్యార్థి ఉన్నత ఉద్యోగాలు సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు భవిష్యత్తులో ఐఏఎస్ సాధించడమే తన లక్ష్యంగా పెట్టుకున్నట్టు డిప్యూటీ తాసిల్దార్ వెంకట భరత్ పేర్కొన్నారు.

## వార్తాపత్రికలను కాపాడుకుందాం




(పల్లె వెలుగు)

ఉదయం తలుపులు తెరవగానే వార్తాపత్రిక శుభోదయం అంటూ పలకరిస్తుంది. మన దేశంలో తొలిసారి జేమ్స్ ఆగస్టస్ హెక్కీ నాయకత్వంలో "హిక్కీస్ బెంగాల్ గెజిట్" అనే వారపత్రిక కలకత్తా నుంచి 1780 జనవరి 29న వెలువడింది. ఈ వార్తా పత్రిక నిష్పక్షపాతంగా, నిక్కచ్చిగా వార్తలను ప్రజలకు చేర్చడంతో భయపడిన నాటి బ్రిటీష్ ప్రభుత్వం 1782లో దానిని రద్దు చేసింది. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడం, ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య అనుసంధాన కర్తలుగా నిలవడం, భావప్రకటనా స్వేచ్ఛను కాపాడడం, అవినీతి అక్రమాలు జరగకుండా 'వాచ్ డాగ్'లా పని చేయడం, పేదల పక్షపాతిగా నిలవడం, సమయానుకూలంగా ప్రపంచ వార్తలను మన ఇంటికి/కంటికి/మనసు లోతుల్లోకి చేర్చడం, ప్రజలను బలోపేతం చేయడం, ప్రభుత్వాలు నిర్ణయాలను తీసుకోవడంలో సహకరించడం, ప్రజల బతుకు వెతలను వేలెత్తి చూపడం, ప్రజలను చైతన్యవంతం చేయడం వార్తాపత్రికల కర్తవ్యం. తద్వారా నిత్యజీవితంలో ఓ ప్రధానమైన భాగమై మన జీవితాలతో అవిభాజ్యమైన అనుబంధాలను కలిగిఉన్నాయి. డిజిటల్ టెక్నాలజీ వరదలో సంప్రదాయ వార్తాపత్రికల ఆదరణ క్రమంగా కొట్టుకుపోతున్నది. ఆన్‌లైన్ పత్రికలు, సోషల్ మీడియా పోస్టులతో పాఠకుల్లో వార్తాపత్రికల పట్ల దృష్టి కోణం మారుతున్నది. క్షణాల్లో డిజిటల్ వేదికల్లో ప్రపంచ వార్తలు ప్రజలకు చేరుతున్నాయి. టివీ చానళ్లు 24 గంటల వార్తలతో పేపర్ చదవాలనే వాంఛ కూడా క్రమంగా తగ్గుతున్నది. వార్తాపత్రికల్లో ప్రకటనల రెవిన్యూ తగ్గడం, వినియోగదారుల అభిరుచులు మారడం, వార్తాపత్రికల మధ్య పోటీతత్వం పెరగడం, వార్తాపత్రికల ముద్రణ/నిర్వహణ ఖర్చులు పెరగడం, డిజిటల్ వేదికలు ఏకీకరణ కాకపోవడం, వార్తాపత్రికపై నమ్మకాలు సన్నగిల్లడం, పర్యావరణ అంశాలు, ఎల్లో జర్నలిజం, కరోనా విపత్తు లాంటి సవాళ్ల నడుమ వార్తాపత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది, మారుతూనే ఉన్నది. రానున్న రోజుల్లో వార్తాపత్రిక మనుగడ సుసాధ్యం కావడానికి నిక్కచ్చి వార్తలను అందించడం, నాణ్యమైన సమాచారం చేరవేయడం, డిజిటల్ ఇంటిగ్రేషన్ సాధించడం, ప్రతిభావంతులైన నిజాయితీపరులు మాత్రమే విలేకరులుగా సేవలు అందించడం, పాఠకుల అభిరుచుల ఆధారంగా పత్రికల్లో సమయానుకూలంగా మార్పులు చేయడం, ప్రభుత్వాలు తమ ప్రకటనలతో ప్రోత్సహించడం, మెరుగైన కచ్చితమైన సమాచారాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం లాంటి చర్యలు తీసుకోవడం పత్రికా యాజమాన్యాలకు తప్పనిసరి అని గమనించాలి. అయితే మనకు పేపరు చదివే ఓపిక సన్నగిల్లడంతో సంప్రదాయ వార్తాపత్రికల మనుగడ ప్రమాదకరంగా మారుతున్నది. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని 'భారతీయ వార్తాపత్రికల దినోత్సవ' (జనవరి 29) వేదికగా పత్రికను ఆదరిస్తూ, మన వార్తాపత్రికలను మనమే కాపాడుకుందాం.

# చర్చలతోనే జల సమస్యల పరిష్కారం

(పల్లె వెలుగు)


తెలంగాణ ప్రభుత్వానికి ట్రైబ్యునల్1 ప్రకారం, వారి కృష్ణా జలాల వాటా ఎంతో, ఇప్పుడు ట్రైబ్యునల్2 ముందు వారి అవసరాలకు ఎన్ని జలాలు అవసరమో ఇంకా స్పష్టత కొరవడినట్టుగా గోచరిస్తోంది. పైగా గందరగోళం రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. తాజాగా వారి వాటా బచావత్ ట్రైబ్యునల్ వెలువరించిన తీర్పు ప్రకారం, 299 టీఎంసీ లకు అదనంగా, 490 టీఎంసీలు అంటున్నారు. 555 టీఎంసీలు అవసరమని ట్రైబ్యునల్2 ముందు విన్నవించుకున్నట్టు చెబుతున్నారు. ఈ సంఖ్య ఏ విధంగా లెక్క కడితే వస్తుందో ఎవరూ చెప్పలేరు. తెలంగాణ ట్రైబ్యునల్2 ముందు మొదటగా వారి అవసరాలు 599 టీఎంసీలు నికర వినియోగంగా చూపించారు. ప్రభుత్వం మారాక దీనిని 763 టీఎంసీలుగా మార్చారు. ట్రైబ్యునల్ ముందు తెలంగాణ తుదివాదనలు పూర్తయిపోయాయి. తమ తుది వాదనలు పూర్తయ్యాక కూడా వారి వాటాలపై స్పష్టత రాకపోవడం విడ్డూరమనిపించదా? ఇంకా వేర్వేరు వ్యాఖ్యలు వినిపించవలసిన అవసరం ఏముంది? న్యాయస్థానాలు తమ తీర్పులను అమలులో ఉన్న చట్టాల ఆధారంగా ఇస్తాయి. భావావేశాలు, మనోభావాలు, విశ్వాసాల ఆధారంగా పరిష్కరించవు. బచావత్ ట్రైబ్యునల్ నీటి వాటాలను ఏ ప్రాతిపదికన నిర్ణయించాలి అన్న అంశంపై విస్తృత అధ్యయనం చేసి వాటిని సుదీర్ఘంగా వివరించి తీర్పు చెప్పింది. మొట్టమొదటిగా విచారణ సమయానికి వినియోగంలో ఉన్న ప్రాజెక్టులకు ప్రథమ ప్రాధాన్యాన్ని ఇచ్చింది. అప్పటికే ఆ ప్రాజెక్టుల వినియోగంలో ఉన్న ఆయకట్టు అవసరాలను దృష్టిలో ఉంచుకోకపోతే ఆ ప్రాంతాల్లో స్థిరపడిన ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం అవుతుందని అది సమంజసం కాదని చెప్పింది. ఈ కోవలోనే కృష్ణా డెల్టాకు సింహభాగంగా 181.2 టీఎంసీలు, కేసీ కెనాల్‌కు 39.9 టీఎంసీలు లభించాయి. 1970 నాటికి నాగార్జునసాగర్ నిర్మాణం కీలక దశకు చేరుకొని పాక్షికంగా అమలులోకి రావటంతో ఆ ప్రాజెక్టు అవసరాలకు 281 టీఎంసీలకు కూడా ప్రాధాన్యం ఇచ్చింది. ఇందులో తెలంగాణ వాటాగా 99 టీఎంసీలు ఉన్నాయి. తెలంగాణ నీటి అవసరాలను అప్పటి ఆంధ్రప్రదేశ్ సమర్థవంతంగా సమర్పించలేదన్న వాదన సమర్థనీయం కాదని ప్రస్తుత ట్రైబ్యునల్ 2016లో చెప్పింది. ఇది రాజకీయ ఆరోపణే కానీ, ఏ చట్టాన్ని అతిక్రమించినది కాదు. తెలంగాణ నాయకుల ఇప్పటి వాదనలలో, ప్రకటనలలో, వివరణలలో ఏ సందర్భంలోనూ ఫలానా చట్టంలోని ఫలానా సెక్షన్ ఉల్లంఘన జరిగినట్లు ఆధారాలు ఉటంకించటం లేదు. అన్నీ రాజకీయ ప్రేరేపణ ఆధారితాలే. అమలులోకి రాని ట్రైబ్యునల్2, 2013లో చేసిన కేటాయింపులు కూడా మొత్తం వారికి స్వీయ సమర్పణ చేసుకుంటున్నారు. సెక్షన్3, ప్రాతిపదికన విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వ లేఖను పేర్కొంటూ, దీని ప్రకారం బచావత్ తీర్మానించిన 811 టీఎంసీల కేటాయింపును రద్దుగా భావించాలని వాదిస్తోంది. అంటే బచావత్ తీర్పులో ఉమ్మడి



ఆంధ్రప్రదేశ్ కేటాయింపులు మాత్రం పాక్షికంగా రద్దు అని వాదన. ఒక కార్యనిర్వాహక ఆదేశం ఒక చట్టాన్ని ఒక రాష్ట్రానికి అనుకూలంగా ఇంకొక రాష్ట్రానికి విరుద్ధంగా, పాక్షికంగా రద్దు చేయటాన్ని ఏ న్యాయస్థానమైనా సమర్థిస్తుందా? ఎటు చూసినా 2002 సవరణ చట్టంలోని నాలుగవ నిబంధన ప్రకారం గానీ, 2014 రాష్ట్ర విభజన చట్టం ప్రకారం గానీ బచావత్ కేటాయింపులు మారే అవకాశాలు లేనే లేవు. మరి తెలంగాణ నాయకులు ఊహిస్తున్నట్లుగా కేటాయింపులలో సమూల మార్పులు జరుగుతాయో లేదో వేచి చూడాలి. ఒకవేళ మార్పులు వాళ్ళు కోరుకుంటున్నట్లు జరగకపోతే తెలంగాణ ప్రజానీకానికి ఏమి వివరణ ఇచ్చుకుంటారు? సుప్రీంకోర్టుకు వెళ్లి, అది నిలిపివేస్తాం అంటారేమో. ఇన్ని సంవత్సరాల తరువాత వెలువడిన తీర్పును సుప్రీంకోర్టు ఏకపక్షంగా నిలిపివేస్తుందా? ఆ తీర్పు చట్టాలను అనుసరించి ఉన్నప్పుడు అడ్డు తగులుతుందా?

# చారిత్రక బాధ్యతగా గాంధీ సందేశ యాత్ర

(పల్లె వెలుగు)



200 ఏళ్ళ బ్రిటిష్ వలస పాలనలో బానిసత్వం అనుభవించిన భారతదేశాన్ని దాస్య శృంఖలాల నుంచి విముక్తి చేసేందుకు ప్రజలందరినీ ఐక్యం చేసిన మహానాయకుడు గాంధీ. ఆ స్ఫూర్తితో ఆనాటి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న కోట్లాది కుటుంబాల్లో మా కుటుంబం కూడా ఒకటి. మా పెదనాన్న దివంగత శ్రీరామరెడ్డి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జైలుకెళ్ళాడు. ఆ కాలంలో హిందూపురానికి గాంధీ వచ్చినప్పుడు, మా తండ్రి దివంగత కావేరప్ప... నీలకంఠాపురం గ్రామం నుంచి కాలినడకన హిందూపురానికి వెళ్ళి గాంధీ సందేశాన్ని విని, ఆ స్ఫూర్తితో గ్రామంలో దళితులను దేవాలయ ప్రవేశం చేయించాడు. గాంధీ ఆలోచనల స్ఫూర్తితో మా (ఉమ్మడి) కుటుంబంలో ఇప్పటికి సుమారు పది కులాంతర వివాహాలు జరిగాయి. మా కుటుంబం చేపడుతున్న ప్రతి సేవా కార్యక్రమం వెనుక గాంధీ స్ఫూర్తి ఉంది. ఈ రోజు భారతదేశంలో మనమంతా స్వేచ్ఛావాయువులు పీలుస్తూ ప్రజాస్వామ్యాన్ని అనుభవిస్తున్నామంటే అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులతో పాటు గాంధీ నాయకత్వం కూడా ప్రధాన కారణం. అశేష ప్రజాకర్షణ, సమ్మోహనశక్తి, త్యాగనిరతితో స్వాతంత్ర్యోద్యమంలో ప్రజలను కదిలించిన ఆయన నాయకత్వానికి ముగ్ధుడైన మహాకవి రవీంద్రనాథ్ ఠాగూర్, గాంధీని మహాత్మునిగా సంబోధించాడు. తనను మహాత్ముడిగా ఆరాధించవద్దని చెప్పిన వినమ్రనేత గాంధీ. సుభాష్ చంద్రబోస్ ఆయనను 'జాతిపిత'గా అభివర్ణించాడు. దక్షిణాఫ్రికా నల్లజాతి యోధుడు నెల్సన్ మండేలా, అమెరికా మానవ హక్కుల యోధుడు మార్టిన్ లూథర్‌కింగ్ వంటి నాయకులు గాంధీ సిద్ధాంతాలతో స్ఫూర్తి పొంది, తమ దేశాల్లో ప్రజల హక్కుల కోసం ఉద్యమించారు. "రక్తమాంసాలు కలిగిన ఇలాంటి మనిషి ఒకరు నిజంగా ఈ భూమిపై నడయాడారని భవిష్యత్ తరాలు నమ్మకపోవచ్చు" అంటూ ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ అన్నాడంటే గాంధీ ఎంతటి చారిత్రక పురుషుడో అర్థమవుతుంది. అలాంటి గాంధీని నాథూరామ్‌గాడ్సే 1948, జనవరి 30న ఢిల్లీలో తుపాకితో కాల్చి చంపాడు. స్వాతంత్ర్యోద్యమంతో ఏ మాత్రం ప్రమేయంలేని కొందరు, కుటిల రాజకీయాల కోసం గాంధీ జీవితంపై అసత్యాలతో, వక్రీకరణలతో ఒక పథకం ప్రకారం వ్యతిరేక ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారు. గాంధీ త్యాగాలను, ఆలోచనలను కించపరుస్తూ, అవహేళన చేస్తూ సామాజిక మాధ్యమాల్లో ఆయనపై కొందరు బాహాటంగా విద్వేషాన్ని వెదజల్లే దుస్థితి నేడు దాపురించింది. గాంధీని, స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ఆనాటి త్యాగమూర్తులను అవమానించడమంటే మన దేశాన్ని, మన స్వాతంత్ర్య పోరాట చరిత్రను అవమానించుకోవడమే. కేంద్ర ప్రభుత్వం ఇటీవల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి మహాత్మాగాంధీ పేరును తొలగించడం ఆవేదన కలిగిస్తోంది. ఏ ప్రభుత్వం ఉన్నా గాంధీ పేరును భవిష్యత్ దార్శనిక పథకాలకూ, మరిన్ని సంస్థలకూ విస్తరించి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిని అందివ్వాలి. అంతేగానీ ఉన్న పేర్లను తొలగించకూడదు. గాంధీ స్ఫూర్తితో ఆయన తరువాతి తరం దేశం కోసం, సమాజం కోసం చాలా మేరకు నిజాయితీగా, సేవాదృక్పథంతో పనిచేసింది. ఇప్పుడు గాంధీ గురించి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఏ మాత్రం ప్రభావం కాలేని కొత్తతరం దేశంలో ఉన్నది. ఇది సహజ పరిణామమే. దేశంలో నేడు ప్రభావశీలకంగా ముందుకొచ్చిన ప్రతికూల విద్వేష భావజాలం, నేటి తరానికి స్వాతంత్ర్యోద్యమ వాస్తవ చరిత్రను కాకుండా వక్రీకరణలతో కూడిన చరిత్రను నూరిపోయడానికి ప్రయత్నిస్తోంది. ఇది ఎంత వికృతంగా మారిందంటే జాతిపిత పైనే తప్పుడు ప్రచారం చేసేటంతగా. ఉదాహరణకు గాంధీ బ్రిటిష్ ఏజెంట్ అనీ, పాకిస్థాన్ ఏర్పాటుకు కారకుడనీ, ముస్లింల పక్షపాతి అనీ, హిందువుల వ్యతిరేకి అనీ... ఇలా ఇష్టానుసారం ప్రతికూలశక్తులు ప్రచారం చేస్తున్నాయి. అమాయక యువత ఆ అవాస్తవాలను నమ్మి తమ మెదళ్లలో తప్పుడు భావాలను నింపుకుంటోంది. సత్యం, సత్యాగ్రహం, అహింస, మానవత, ప్రేమ, పరమత సహనం, జాతీయ ఐక్యత, సర్వోదయ, స్వదేశీ, అంటరానితనం నిర్మూలన, నైతిక విలువలు, గ్రామస్వరాజ్యం, స్త్రీ పురుష సమానత్వం, తదితర సిద్ధాంత, కార్యాచరణలతో యావత్తు దేశాన్ని మేల్కొలిపి సామాన్యులను అసామాన్యులుగా తీర్చిదిద్దిన మహాఋషి గాంధీ. ఆయన ఆలోచనలను నేటితరానికి, భవిష్యత్ తరాలకూ అందించాల్సిన చారిత్రక బాధ్యత గాంధీ అభిమానులందరిపై ఉంది. మహాత్మాగాంధీ 78వ వర్ధంతిని పురస్కరించుకుని జనవరి 28, 29, 30 తేదీలలో నీలకంఠాపురం గ్రామం నుంచి హిందూపురం (గాంధీచౌక్) వరకూ మూడు రోజులపాటు 'మహాత్మాగాంధీ సందేశయాత్ర' పేరుతో పాదయాత్ర చేయాలని సంకల్పించాను. రాజకీయాలకు అతీతంగా చేపట్టే ఈ యాత్రలో శాంతి, సామరస్యం, మానవత, సమతలను కోరుకునే వారంతా సంఘీభావాన్ని అందిస్తారని ఆశిస్తున్నాను.

## చేతన,యూఎస్ ఫౌండేషన్ల సహకారంతో.. 40 కుట్టు మిషన్లు, 12 తోపుడు బండ్ల పంపిణీ

.

(పల్లె వెలుగు దినపత్రిక):

నిరుద్యోగుల ఉపాధికి నిరంతరం కృషి తలకొండపల్లి జనవరి 29 ప్రతినిధి రామానుజన్ నిరుపేదల ఉపాధికి నిరంతరం కృషి చేస్తామని చేతన ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్, యూఎస్ ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డిలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని దేవకి గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో 40 కుట్టు మిషన్లు, 12 తోపుడు బండ్లు, ట్రై సైకిళ్ ను పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు సేవ చేయడం లోనే నిజమైన ఆనందం, మానవ సేవే మాధవ సేవ అని చెప్పారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించే వారికి నా యొక్క సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో పాటు ఫౌండేషన్ చైర్మన్ లు రవికుమార్, ఎర్ర సుధాకర్ రెడ్డి, యువ నాయకులు తలకొండపల్లి సురేష్, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రముఖ కవి రుక్మాంగద రెడ్డికి ఘన నివాళి



**వెల్దండ జనవరి 29 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక) :**
నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ కవి, సాహితీ వేత్త , విశ్రాంత ఉపాధ్యాయులు రుక్మాంగద రెడ్డి (80) ఇటీవల అనారోగ్యానికి గురై మరణించిన విషయం తెలిసిందే. గురువారం వారి కుటుంబాన్ని ప్రముఖ కవి, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న పరామర్శించి, రుక్మాంగద రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుక్మాంగద రెడ్డి గారి మరణం సాహితీ లోకానికి, పాలమూరు జిల్లాకు తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సామ చెన్నకేశవులు, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడిగా కొప్పు అంజయ్య



**వెల్దండ జనవరి 29 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):**
వెల్దండ మండల మాదిగల ఐక్యవేదిక కార్యనిర్వహక కమిటీ అధ్యక్షుడిగా అజిలాపూర్ గ్రామానికి చెందిన కొప్పు అంజయ్యను నియమిస్తూ.. మండల ఐక్యవేదిక వ్యవస్థాపక కమిటీ నాయకులు జారీచేసిన ఉత్తర్వులను మాదిగ ఐక్యవేదిక నాయకులు గురువారం కొప్పు అంజయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక వ్యవస్థాపక కమిటీ నాయకులు కొయ్యల పుల్లయ్య, నక్కర కంటి శ్రీనివాస్, జయ ప్రకాష్, తక్కల్లపల్లి శేఖర్, గుద్దేటి ప్రభాకర్, దార్ల కుమార్, తాంద్ర జంగయ్య, దుబ్బ నాగేష్ లు ఉత్తర్వులను జారీ చేసి అందజేశారు. మరియు కమిటీ సభ్యులు కొమ్ము అంజయ్య, పోలే వెంకటయ్య, ఈదులపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అరకు ఉత్సవ్ ప్రారంభం

**అరకులోయ (అల్లూరి జిల్లా) పల్లె వెలుగు :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన అరకు ఉత్సవ్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఫిబ్రవరి 1 వరకూ జరిగే ఈ ఉత్సవ్‌ను గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణితో కలిసి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణం ఇందుకు వేదికైంది. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ అల్లూరి జిల్లాను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక ప్రాభవాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే పదేళ్లలో ప్రతి కుటుంబానికి పర్యాటక ఉపాధి లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. అరకు ఉత్సవ్ గిరిజన సంస్కృతిని కాపాడుతూ, ఈ ప్రాంత అభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు. అరకు అందాలు, సోయగాలు, లోయలు, చల్లని గాలులు, వృక్ష సంపద మనసుకు ఆహ్లాదాన్ని కలిగిస్తాయన్నారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు తీరాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చడమే తమ సంకల్పమన్నారు. మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ అరకులో వసతి సౌకర్యాల కొరతను తీర్చేందుకు ప్రభుత్వం రూ.ఎనిమిది కోట్లతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందని చెప్పారు. అరకు కాఫీకి ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని అన్నారు. అంతకుముందు 35 రకాల కళా ప్రదర్శనలతో సాగిన కార్నివాల్‌ను తిలకించిన ఆమె గిరిజన సంప్రదాయ వాయిద్యం డోలును వాయించి, నృత్యకారులతో కలిసి నృత్యం చేశారు. లంబసింగిలో టెంట్ సిటీ, పోలవరం జిల్లా మారేడుమిల్లిలో హోమ్ స్టేల అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి దుర్గేష్ శంకుస్థాపనలు చేశారు. స్థానిక కళాకారులను మంత్రులు సన్మానించారు.

## కార్పొరేట్ల కోసమే భూ సేకరణకు

**(పల్లె వెలుగు)**
రాజధాని అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు పేరుతో రైతుల నుంచి భూములు లాక్కొని ఎవరికో లబ్ధి చేకూర్చే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోబోమని అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ హెచ్చరించారు. కేరళ, కర్ణాటక, పంజాబ్ వంటి రాష్ట్రాల్లో ఔటర్ రింగ్ రోడ్లకు తక్కువ భూమి సేకరించారని, కానీ ఆంధ్రప్రదేశ్‌లో అవసరాలకు మించి బలవంతపు భూసేకరణ జరుగుతోందన్నారు. రాజధాని అమరావతి ఔటర్‌రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్లో పేర్కొన్న ఎన్‌టిఆర్ జిల్లా వీరులపాడు మండలం పొన్నవరం మధిర క్రాస్ రోడ్డు వద్ద గల బాధిత రైతుల భూములను గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరుతూ నిరసన ప్రదర్శన చేపట్టారు. మైలవరం వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో రైతులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా విజూ కృష్ణన్ మాట్లాడుతూడ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో బలవంతపు భూసేకరణ జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 99 పైసలకే పలు కార్పొరేట్ కంపెనీలకు వేలాది ఎకరాలు కట్టబెడుతోందన్నారు. రైతుల నుంచి తీసుకున్న భూములనూ కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతోందని విమర్శించారు.

## యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

**-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్**



**వెల్దండ జనవరి 29 ప్రతినిధి రామాంజనేయులు (పల్లె వెలుగు దినపత్రిక):**
యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనిలా సంజు కుమార్ యాదవ్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో మండల తహసిల్దార్ కార్యాలయం పక్కకు నూతనంగా దర్బార్ స్వీట్స్ మరియు కేఫ్ ను గురువారం ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. దర్బార్ స్వీట్స్ మరియు కేఫ్ నిర్వాహకుడు, బొల్లంపల్లి గ్రామానికి చెందిన మండలి జగన్ హోటల్లో నిర్వహించిన పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన హోటల్ నిర్వాహకులను శాలువాతో సన్మానించి, యువత స్వయం ఉపాధి రంగాల్లో ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జక్కుల చిన్న జంగయ్య యాదవ్, సిలోన్ బావి తండా సర్పంచ్ లక్ష్మీపతి, రామయ్య, హరికృష్ణ, కానుగుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు ఎకరాకు రూ.40 లక్షలు చెల్లించాలి

**-అజిలాపూర్ లో ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం గ్రామసభ**



**వెల్దండ జనవరి 29 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):**
వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం సర్పంచ్ సిద్ధగోని రమేష్ గౌడ్ అధ్యక్షతన కేఎల్ఐ ఉపకాల్వల నిర్మాణం లో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితులు మాట్లాడుతూ.. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డీ-82 ప్రధాన కాలువల నుంచి చేపట్టే ఉపకాల్వల నిర్మాణాల కోసం తమ భూమి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాము స్పష్టం చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఆర్.ఆర్. ఆర్ , హెచ్ఎండిఏ సమీపంలో ఉన్న తమ భూములకు ఎకరాకు రూ. 40 లక్షల చెల్లించాలని కోరారు. దీనికి స్పందించి ఉప తహసిల్దార్ కార్తీక్ రావు వారి డిమాండ్లను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు.

## మేడారంలో కొలువుదీరిన వనదేవతలు

**-ముగిసిన సమ్మక్క ఆగమన ఘట్టం**

**-తెలంగాణ మంత్రులు పొంగులేటి, సీతక్క పర్యవేక్షణ**



**(పల్లె వెలుగు)**
ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర 'మేడారం' మహా ఘట్టం చివరి అంకానికి చేరుకుంది. గురువారం సాయంత్రం చిలుకలగుట్ట నుంచి సమ్మక్క తల్లి గద్దెపైకి చేరుకోవడంతో వనదేవతలందరూ కొలువుదీరినట్టయింది. ముందుగా సమ్మక్కను సాయంత్రం 7:15 గంటలకు ప్రధాన పూజారి కొక్కర్ల కృష్ణయ్య తీసుకొస్తూ చిలకలగుట్ట దిగగానే జిల్లా ఎస్పి సుధీర్‌రామ్‌నాథన్ కేకన్ గాలిలో కాల్పులు జరిపి స్వాగతం పలికారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తోపాటు మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్, అధికార యంత్రాంగం, ఆదివాసీ ప్రజా ప్రతినిధుల మధ్య, పోలీసులు భారీ బందోబస్తు నడుమ సమ్మక్క ఆగమనం ప్రారంభమైంది. సమ్మక్కను వడ్డెలు తీసుకొస్తుండగా మహిళల నృత్యాలు, శివసత్తుల నడుమ ఈ కార్యక్రమం కొనసాగింది. నేడు(శుక్రవారం) తల్లుల దర్శనం కోసం తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల నుంచి లక్షలాది మంది తరలిరానున్నారు. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెలపై కొలువుదీరడంతో యాత్రికులు భారీ ఎత్తున తరలిరానున్నారు.ఆదివాసీ ప్రజా ప్రతినిధుల మధ్య, పోలీసులు భారీ బందోబస్తు నడుమ సమ్మక్క ఆగమనం ప్రారంభమైంది. సమ్మక్కను వడ్డెలు తీసుకొస్తుండగా మహిళల నృత్యాలు, శివసత్తుల నడుమ ఈ కార్యక్రమం కొనసాగింది.

## ప్లాస్టిక్ నియంత్రణలో కేరళ దిక్సూచి



**(పల్లె వెలుగు)**
మన దేశంలో ప్లాస్టిక్ నియంత్రణ పెను సవాల్‌గా మారింది. జీవరాశి మనుగడకు ఇది ముప్పుగా మారింది. అయినప్పటికీ రోజు రోజుకూ ప్లాస్టిక్ వినియోగం పెరుగూతూనే ఉంది. గ్రామాలు, పట్టణాల్లోనే కాకుండా నేడు అటవీ ప్రాంతాలను సైతం కలుషితం చేస్తోందీ మహమ్మారి. భూమిపై జీవించే జీవరాశులే కాకుండా, జలచరాశులు సైతం ప్లాస్టిక్ భూతానికి బలౌతున్నాయి. ప్రధానంగా కుంభమేళాలు, ప్రధాన దేవాలయ పరిసరాలు, జాతరల్లో వాతవారణ కాలుష్యం భారీగా పెరిగిపోతున్నది. ఇందుకు భిన్నంగా కేరళ రాష్ట్రంలోని శబరిమలలో ఆ ప్రభుత్వం ప్లాస్టిక్ నియత్రణకు తీసుకున్న చర్యలు..పర్యావరణ హితానికి దోహదపడుతున్నాయి. ఇతర రాష్ట్రాలకు లెఫ్ట్ సర్కారు దిక్సూచిగా నిలుస్తోంది. 100 నుండి 500 ఏళ్ల వరకు ప్లాస్టిక్ భూమిలో కలిసి పోకుండా అలాగే ఉంటుంది. ఇది అందరికీ తెలిసిందే. ఇది శాస్త్రీయంగా నిరూపితమైంది కూడా. భూమినే కాకుండా నీరు, వాయువునూ కలుషితం చేస్తుంది ప్లాస్టిక్. ఇది తెలిసినప్పటికీ..ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించ లేకపోతున్నాయి ప్రభుత్వాలు. లక్షల్లో భక్తులు దర్శించుకునే ప్రధాన ఆలయాలు, జాతరలు, కుంభమేళాలు లాంటి ప్రాంతాల్లో పారిశుధ్య సమస్యలు తీవ్ర స్థాయిలో ఉంటున్నాయి. దీంతో ఆయా ప్రాంతాలు అత్యంత దుర్భరంగా మారుతున్నాయి. పరిస్థితి ఇలా ఉంటే శబరిమలలో ప్లాస్టిక్ కట్టడికి తీసుకున్న చర్యలు..ఇతర రాష్ట్రాలకు అనుసరనీయమని చెప్పవచ్చు. దేశ వ్యాప్తంగా లక్షలాది మంది అయ్యప్ప భక్తులు శబరిమలను దర్శించుకునే క్రమంలో అటవీ ప్రాంతం ప్లాస్టిక్ మయంగా మారేది. ఈ నేపథ్యంలో కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం ఎరుమేళి, పంబ, నీలక్కల్ ప్రాంతాల్లో ప్లాస్టిక్ నియత్రణకు విస్తృత తనిఖీలు చేపట్టి నియంత్రించగలిగింది. ప్లాస్టిక్‌ను నిరోదించడంతో పర్యావరణం కొంత దెబ్బతినకుండా ఉంది. ఉత్తరప్రదేశ్‌లో గతంలో నిర్వహించిన కంభమేళలో పారిశుధ్య పరిస్థితి తెలిసిందే. ప్లాస్టిక్‌తో పాటు ఇతర వ్యర్థాల తొలగింపుపై అక్కడి ప్రభుత్వం చేతులెత్తేసింది. దీంతో ప్రయాగ్‌రాజ్ ప్రాంతం కలుషితంగా మారింది. గంగా, యమున నదీ ప్రాంతాలు కనీసం స్నానం చేసేందుకు వీలు లేకుండా ఉందనే విమర్శలొచ్చాయి. మల కొలీఫాం బ్యాక్టీరియా, ప్లాస్టిక్. ఇతర చెత్తతో కోట్లాది మంది ప్రజలు అనారోగ్యపాలయ్యారు. బీజేపీ ప్రభుత్వం ప్రచారంపై చూపిన శ్రద్ధ సౌకర్యాల కల్పనలో చూపలేదనేది స్పష్టమైంది.ఈ సమస్యలన్నీ ఎక్స్‌పోజ్ కాకుండా యూపీ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం తెలంగాణలో మినీ కుంభమేళ జరుగుతోంది. ప్రతీ రెండేండ్లకోసారి మేడారంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వందలాది ప్రాంతాల్లో ఈ జన జాతర జరుగుతూ ఉంటుంది. ఈ నెల 28 నుండి 31 వరకు సమ్మక్క-సారక్క జాతర జరుగుతున్న నేపథ్యంలో పారిశుధ్య సమస్య పెను సవాల్‌గా మారింది. ప్రధానంగా మేడారంలో ప్లాస్టిక్ వినియోగం ఆందోళన కలిగిస్తోంది. ఇక్కడ ప్లాస్టిక్ నిషేదం అని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించినా.. కార్యాచరణలో చూపడం లేదు. కోటి మందికి పైగా భక్తులు దర్శించుకుంటారని అంచనా వేసిన సర్కార్..ప్లాస్టిక్ నియంత్రణకు పెద్దగా తనిఖీలు చేపట్టడం లేదు. దీంతో గతంలోలా ఈ సారి కూడా మేడారంలో పది వేల టన్నుల ప్లాస్టిక్ పేరుకపోనుంది. ఈసారి కూడా ప్లాస్టిక్‌ను ఏరివేయడం, రీసైక్లిన్ చేయడం సవాల్‌గా మారనుంది. జంపన్న వాగులో షాంపూలు, సబ్బు కవర్లు, ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిళ్లు వేస్తుంటారు. వీటివల్ల జలచరాలు అంతరించిపోతాయి. తాడ్వాయి, ఏటూరు నాగారం అటవీ ప్రాంతాలపై పారిశుధ్య ప్రభావం పడుతుంది. దీంతో కోతులు, జింకలు, వన్యప్రాణుల మనుగడ కష్టంగా మారుతుంది. స్వచ్ఛమైన గాలి, నీరు, సారవంతమైన భూమితో ఉండాల్సిన అటవీ ప్రాంతాలు..జాతర పేరుతో కలుషితం కావడం వల్ల ఆయా ప్రాంతాల గిరిజనుల జీవనం ప్రమాదకరంగా మారనుంది. తెలంగాణ ప్రభుత్వం కేరళ సర్కారును స్ఫూర్తిగా తీసుకుని శబరిమల తరహాలో మేడారం జాతరలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో నియంత్రించాల్సి ఉంది. రోడ్డు రవాణా సంస్థ, దేవాదాయ, పోలీసు, మున్సిపల్, పంచాయతీ రాజ్.. ఇలా ఆయా శాఖల సమన్వయం, అధికారులు పక్కా ప్రణాళికతో వివిధ మార్గాల్లో విస్తృత తనిఖీలు చేపట్టి ప్లాస్టిక్ కవర్లు, ఇతర వస్తువులు మేడారానికి రాకుండా నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.

## సీపీఐ(ఎం) గెలుపు ఖాయం: కొక్కెరపాటి పుల్లయ్య

**అశ్వారావుపేట (పల్లె వెలుగు)**
అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 21 వ వార్డు కౌన్సిలర్‌గా సీపీఐ(ఎం) అభ్యర్థి తగరం నిర్మల గెలుపు ఖాయమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సీపీఐ(ఎం) అభ్యర్థిని గా తగరం నిర్మల గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఆమె నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులు అంగోతు వెంకటేశ్వరరావు, ఎం. జగన్మోహన్ రెడ్డిలకు అందజేశారు. ఈ సందర్భంగా కొక్కెరపాటి పుల్లయ్య మాట్లాడుతూ, అశ్వారావుపేట ప్రజల సమస్యలను మున్సిపాలిటీలో చర్చించి పరిష్కరించాలంటే ప్రజల తరఫున నిజమైన ప్రతినిధులు గెలవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ మద్దతుతో 21 వ వార్డులో పోటీ చేస్తున్న తగరం నిర్మల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే నాయకురాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బి. చిరంజీవి, మండల కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు గంగరాజు, మడిపల్లి వెంకటేశ్వరరావు, నార్లపాటి రవిబాబు, క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
శుక్రవారం 30- 2026



## విద్యార్థుల బాధ్యత ప్రభుత్వాలదే!

(పల్లె వెలుగు)

విద్యాలయాలు సమగ్ర వ్యక్తిత్వం గల సమాజాన్ని తయారు చేసే కర్మాగారాలు.గురువులు అందులో కార్మికులు, వారి సృజనాత్మక బోధనలో తయారైన "విద్యార్థులే విశ్వ సౌభాగ్యానికి పట్టుకొమ్మలు". కానీ వాస్తవంగా నేడు జరుగుతున్న దేమిటి?మన దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నట్లు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక చెబుతున్నది. గత రెండు దశాబ్దాలుగా మన దేశంలో బలవన్మరణాల రేటు ప్రతి ఏటా రెండు శాతం పెరుగు తుండగా.. విద్యార్థుల అఘాయిత్యాలు నాలుగు శాతం చొప్పున పెరుగుతున్నాయి. అంతేకాదు నమోదు కానివీ చాలా ఉంటున్నాయి. అప్రమత్తంగా వ్యవహరిస్తే వీటిని చాలావరకు నిలువరించవచ్చు. ఈ మధ్య కాలంలోనే టెన్త్, ఇంటర్ పరీక్షలు రాశారు విద్యార్థులు. రిజల్ట్స్ వచ్చేవరకు వాటి గురించే ఆలోచిస్తూ వారు మదనపడుతున్నారు. కొంతమంది ఆత్మవిశ్వాసంతో ఉంటే మరికొంత మంది దిగులు ఉంటున్నారు. దీన్ని గమనించాల్సింది తల్లిదండ్రులు. అలాగే ఉపాధ్యాయులు కూడా. పరీక్షలు రాసేది విద్యార్థులైతే, వాటి ఫలితాలు, సామర్థ్యాల స్థాయిని ఎవరూ గుర్తించడం లేదు. అంచనాలు ఎక్కువ పెట్టుకోవడం, అవి కాస్తా అనుకూలంగా రాక ఆందోళన చెందడం మానసిక కుంగుబాటుకు దారితీస్తున్నది. పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఒత్తిళ్లతో కూడిన చదువుల్ని తట్టుకోలేకపోతున్నరన్నది వాస్తవమని విద్యా నిపుణులు కూడా చెబుతున్నారు. అయితే వీటికితోడు ఆర్థిక, సామాజిక కారణాలు, వివక్ష లాంటివి కూడా విద్యార్థులను వేధిస్తున్నట్టు తెలుస్తున్నది.ఓ వైపు ఉపాధ్యాయులు, మరోవైపు తల్లిదండ్రులు మార్కుల కోసం ఒత్తిడి తేవడంతో కుంగుబాటుకు గురై విద్యార్థులు నిస్సాహాయ స్థితిలో ప్రాణాలు తీసుకుంటున్నారు.ఇది చాలా తప్పని, బతికేందుకు చాలా అవకాశాలున్నాయన్నది వారికి వివరించాలి. ఉపాధ్యాయులు కూడా ఇతరులను చూపెడుతూ బాగా చదవాలని, పరీక్షలు బాగా రాయాలని ఒత్తిడి చేయడం సరికాదు. ఎందు కంటే, కొందరు దీన్ని సానుకూలంగా తీసుకుంటే, ఇంకొందరు ప్రతి కూలంగా తీసుకుంటున్న పరిస్థితి ఉంది. వారు ఎందులో రాణిస్తారో, ఎందులో ఫెయిలవుతున్నారో గమనించి అందులో వారిని ఉత్తీర్ణత అయ్యేలా చూడటమే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యతగా ఉండాలి. ఎందుకంటే పోటీ పరీక్షల కోసం విద్యా సంస్థలు, కోచింగ్ కేంద్రాల్లో చేరే వారిలో చాలామంది దూరప్రాంతాల నుంచి వస్తుంటారు. హఠాత్తుగా కుటుంబానికి, స్నేహితులకు దూరంగా ఉండటం వల్ల వీరిలో ఒంటరితనం చోటు చేసుకుంటుంది. ఇది కూడా మానసిక కుంగుబాటుకు కారణమవుతున్నది.తల్లిదండ్రులు విడిపోవడం, కుటుంబ తగాదాలు, స్నేహితుల మధ్య విభేదాలు వంటివి కూడా విద్యార్థులపై విపరీత ప్రభావం చూపుతున్నాయి. ఓదార్చడానికి తోడులేని వాతావరణంలో ఇవి ఎక్కువగా అనర్థానికి దారితీస్తున్నాయి. తెలిసి తెలియని వయసులో మాదక ద్రవ్యాలు, మద్యం వంటి వ్యసనాలు కుంగతీస్తున్నాయి. ఆన్‌లైన్ గేమ్స్ లాంటి వాటికి బానిసలుగా మారుస్తున్నాయి. ఇంట్లో సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, ఫీజుల భారం వీరిని తీవ్రమైన వేదనకు గురిచేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరికి చెప్పుకోవాలో తెలియక సతమ తమవుతున్నప్పుడు తోటి విద్యార్థులు సాయం కోసం ప్రయత్నించాలి. తమ సమస్య తెలిస్తే ఎవరు ఏమనుకుంటారో అనే భయంతో వెనుకాడకూడదు. ప్రతి సమస్యకు పరిష్కారముంటుందన్న సంగతి మరవకూడదు. విద్యార్థుల్లో సమగ్ర వ్యక్తిత్వం పెంపొందించడమే లక్ష్యంగా తల్లిదండ్రులు, విద్యాసంస్థలు కృషి చేయాలి. హాస్టల్ విద్యార్థులకు కౌన్సె లింగ్ లాంటి సేవలు, సపోర్టు, మానసిక సమస్యల చికిత్స కేంద్రాలు అందుబాటులో ఉండేలా చూడాలి. మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యం లాంటిదేననే సానుకూల దృక్పథాన్ని పెంపొందించాలి. సమస్యగా భావించినప్పుడు చికిత్స తీసుకోవడం ముఖ్యమని వివరించాలి. విద్యార్థుల్లో ఒకరికొకరు తోడుగా ఉండేలా సుహృద్భావ వాతావరణాన్ని కల్పించాలి. ఒత్తిడి తగ్గడానికి, భావోద్వేగాలను నియంత్రించడానికి ఆటలు, వ్యాయామం ఎంతగానో తోడ్పడతాయి. ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి, కాబట్టి ఆటలకు వ్యాయామానికి సమయాన్ని కల్పించాలి. అలాగే సామాజిక మాధ్యమాల్లో విద్యార్థులు ఎక్కువ సేపు గడపడంతో ఎక్కడో సైబర్ వేధింపులకు లోనవుతారు.గనుక ఈ సైబర్ వేధింపులను అడ్డుకోవడానికి ప్రభుత్వాలు కఠినమైన విధానాలు తీసుకురావాలి. సామాజిక మాధ్యమ సైట్లు యాప్‌లను పర్యవేక్షిస్తూ వీటిమీద అవగాహన కల్పించాలి. ప్రపంచాన్ని మార్చగల "గొప్ప ఆయుధం విద్య".ప్రభుత్వాలు ఉచితంగా అందించాల్సిన విద్యారంగాన్ని వ్యాపారంగా మార్చడంతో, తల్లిదండ్రులు ఫీజులు కట్టి బికారులవుతున్నారు.ఈ ఆత్మహత్యలకు కారకులెవరు? ప్రభుత్వాలకు బాధ్యత లేదా? కాదా! సాయం కోసం ప్రయత్నించాలి. తమ సమస్య తెలిస్తే ఎవరు ఏమనుకుంటారో అనే భయంతో వెనుకాడకూడదు. విద్యార్థుల జీవితాల్ని గాలికొదిలేసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా? విద్యార్థులకు ముందుగా శారీరక, మానసిక ఆరోగ్యం చేజారకుండా చర్యలు చేపట్టాలి. విద్యార్థులు కూడా చావడం కాదు, బతికి సాధించాలి. చదువొక్కటే జీవితం కాదు, నీకంటూ ఏదో ఒక నైపుణ్యం కలిగి ఉంటావు. ఓ వైపు ఉపాధ్యాయులు, మరోవైపు తల్లిదండ్రులు మార్కుల కోసం ఒత్తిడి తేవడంతో కుంగుబాటుకు గురై విద్యార్థులు నిస్సాహాయ స్థితిలో ప్రాణాలు తీసుకుంటున్నారు.అదేమిటో తెలుసుకో ఆత్మవిశ్వాసంతో ఆచరించు.మిమ్మల్ని అవహేళన చేసిన వాళ్లే, మీ గురించి గొప్పగా చెప్పుకునే రోజులు వస్తాయని నమ్ము.

# అమరావతిపై అవే కుట్రలు

(పల్లె వెలుగు)

'ముఖ్యమంత్రి ఎక్కడ కూర్చుంటే అదే సచివాలయం'... అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ అన్న మాట ఇది. 'ముఖ్యమంత్రి ఎక్కడ కూర్చుంటే అదే రాష్ట్ర రాజధాని అవుతుంది' ముఖ్యమంత్రిగానూ, మాజీ అయ్యాకా జగన్మోహన్ రెడ్డి అన్న మాట, అంటున్న మాట ఇదే! కేసీఆర్‌జగన్‌ల మధ్య ఎన్నో సారూప్యతలు ఉన్నాయి. అందుకే కాబోలు ఇద్దరి మధ్య విడదీయలేని బంధం ఏర్పడింది. అదే సమయంలో ఆలోచనలు కూడా అదే విధంగా సాగుతున్నాయి. ఇరువురికీ మొదటి నుంచి ఉమ్మడి శత్రువు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే కనుక వారు ఒకే దృక్పథంతో వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రి సచివాలయానికి వెళ్లడం నామోషీగా కేసీఆర్ భావించగా, విభజిత ఆంధ్రప్రదేశ్‌కు రాజధానే అవసరం లేదని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో మంది ముఖ్యమంత్రులుగా పనిచేశారు. వారందరూ విధుల నిర్వహణకు సచివాలయానికి వెళ్లేవారు. మంత్రివర్గ సమావేశాలు కూడా అక్కడే నిర్వహించేవారు. దేశంలోని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఇదే విధానాన్ని అనుసరించారు. కేసీఆర్ ఒక్కరే సచివాలయం ఉనికిని గుర్తించడానికి ఇష్టపడలేదు. 'ప్రగతి భవన్' పేరిట ఖరీదైన భవనాన్ని నిర్మించుకొని అక్కడే నివాసంకార్యాలయం ఏర్పాటు చేసుకున్నారు. అధికారిక సమావేశాలు, మంత్రివర్గ సమావేశాలు కూడా అక్కడే నిర్వహించేవారు. పాత సచివాలయ భవనాలను కూలగొట్టి ఆర్భాటంగా నూతన సచివాలయ భవనాన్ని నిర్మించినప్పటికీ అక్కడికి కూడా వెళ్లలేదు ఇలాంటి పోకడల వల్లనే రెండేళ్ల క్రితం జరిగిన శాసనసభ ఎన్నికల్లో కేసీఆర్ అధికారాన్ని కోల్పోయారు. 1989కి ముందు ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్టీఆర్ తరచూ గండిపేట వద్ద నిర్మించుకున్న ఆశ్రమానికి వెళ్లేవారు. అప్పుడు దానిపై విమర్శలు వచ్చాయి. 2023 ఎన్నికలకు ముందు కేసీఆర్ కూడా ప్రగతి భవన్‌లో ఉండకుండా తన ఫాం హౌస్‌లో ఎక్కువగా గడిపేవారు. ఇలాంటి చర్యల వల్ల ఇరువురూ అధికారం కోల్పోయారు. ఇప్పుడు జగన్ రెడ్డి విషయానికి వద్దాం! 'ఏ రాష్ట్రానికైనా రాజధాని అవసరమా? రాజధాని అన్న పదం రాజ్యాంగంలో ఎక్కడుంది?' అని ఆయన తాజాగా ప్రశ్నిస్తున్నారు. అమరావతిని 'సోకాల్డ్' రాజధాని అని ఎద్దేవా చేశారు. విజయవాడగుంటూరు మధ్య కాకుండా నదీ పరీవాహక ప్రాంతంలో రాజధానిని నిర్మించడమేమిటని ప్రశ్నించారు. రాజ్యాంగంలో రాజధాని అన్న పదం ఉందా? లేదా? అన్న విషయం పక్కన పెడితే ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో రాజధాని అన్న పదం ఉంది కదా? ప్రపంచంలో రాజధాని లేని దేశం ఏదైనా ఉందా? మన దేశంలో రాజధాని లేని రాష్ట్రం ఏదైనా ఉందా? ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఉత్తరాఖండ్ వంటి కొత్తగా ఏర్పడిన రాష్ట్రాలకు కూడా రాజధానులు ఉన్నాయి కదా? ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే రాజధాని అవసరం లేదని జగన్ రెడ్డి ఎందుకు భావిస్తున్నారో తెలియదు. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులు అని ప్రకటించారు. అది కార్యరూపం దాల్చక ముందే అధికారం కోల్పోయారు. తమ పార్టీ విధానం మూడు రాజధానులు అని ప్రకటించడంలో తప్పులేదు. 2019కి ముందు అసెంబ్లీ సాక్షిగా తాను కూడా బలపరిచిన అమరావతిపై ఆయనకు అంత ద్వేషం, పగ, అసూయ ఎందుకో? అన్నదే అంతు చిక్కని ప్రశ్న! రాజధాని అమరావతిపై తన మనసులోని ద్వేషాన్ని ఆయన గురువారం నాడు మరోమారు వెళ్లగక్కారు. ఆంధ్రప్రదేశ్‌కు అమరావతిని రాజధానిగా ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు పెట్టబోతోందన్న వార్తలు వస్తున్నాయి. బహుశా ఈ కారణంగా సదరు బిల్లును అడ్డుకోవడానికి... సందర్భం కాకపోయినా జగన్ రెడ్డి అమరావతిని వ్యతిరేకిస్తూ మాట్లాడి ఉండవచ్చు. రాష్ట్రం విడిపోయి పదకొండున్నర సంవత్సరాలు అయింది. ఇప్పటికీ రాజధాని విషయమై వివాదం కొనసాగడాన్ని మించిన విషాదం ఏముంటుంది? రివర్ బేసిన్‌లో, అంటే నదీ పరీవాహక ప్రాంతంలో రాజధానిని నిర్మించడం ఏమిటి? అని జగన్ రెడ్డి తాజాగా ప్రశ్నిస్తున్నారు. నదులకు, నాగరికతకు మధ్య విడదీయరాని బంధం అనాదిగా ఉంది. నదులు ఉన్న చోటే నాగరికత వెల్లివిరిసింది. ప్రపంచంలో అనేక మహా నగరాలు నదీ తీరాలలోనే నిర్మితమయ్యాయి. అనేక నగరాల మధ్య నుంచి నదులు ప్రవహిస్తున్నాయి. అమెరికా ఆర్థిక రాజధానిగా పేరొందిన న్యూయార్క్ నగరం హడ్సన్ నదీ తీరం వెంబడి నిర్మితం కాలేదా? సీన్ నదీ తీరం వెంట ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్, ఇంగ్లండ్ రాజధాని లండన్ నగరం థేమ్స్ నదీ తీరం వెంట, ఇటలీ రాజధాని రోమ్ నగరం టైబర్ నది వెంట, నైలు నదీ తీరంలో ఈజిప్టు రాజధాని కైరో, చైనాలోని షాంఘై నగరం యాంగ్జి నదీ తీరం వెంట నిర్మితమైనవే కదా? ఇలా చెప్పుకొంటూ పోతే ఎన్నో ఉదాహరణలు. నదుల వెంటే నాగరికత పరిఢవిల్లిన విషయం జగన్ రెడ్డికి తెలియదా? ప్రజలు ఎడారులను నివాస ప్రాంతాలుగా ఎంచుకోరు కదా? నీరున్న చోటే నివాసాలు




ఏర్పాటు చేసుకుంటారు. వ్యవసాయం చేస్తుంటారు. ఎడారి దేశాలు కూడా డీ శాలినేషన్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకొని నీటి అవసరాలు తీర్చుకుంటున్నాయి కదా! తరచుగా లండన్ వెళ్లే జగన్ రెడ్డి అక్కడ థేమ్స్ నదిని చూసే ఉంటారు కదా? ఇంతెందుకు, గోల్కొండ నవాబులు హైదరాబాద్ నగరాన్ని మూసీ నది ఒడ్డునే నిర్మించారు కదా? మూసీ నది ఇప్పుడు మురికి కూపంగా మారి ఉండవచ్చునుగానీ, ఒకప్పుడు ఆ నదికి వరదలు వచ్చేవి కదా? మూసీ ప్రక్షాళనకు ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది కదా? జగన్ రెడ్డి.. నాడూ నేడూ..అమరావతి గురించి ఇప్పుడు అవాకులు చెవాకులు పేలుతున్న జగన్ రెడ్డి 2019కి ముందు ఏం చెప్పారో ఒకసారి గుర్తుచేసుకుందాం. తాగునీటి అవసరాలు తీరడానికి రాజధాని నదీ తీరంలో నిర్మించాలని చెప్పలేదా? రాష్ట్రానికి మధ్యలో రాజధాని ఉండాలని, కనీసం 30 వేల ఎకరాల భూమి ఉండాలని, అమరావతిని రాజధానిగా ప్రకటించినందున తాను కూడా తాడేపల్లిలో ఇల్లు నిర్మించుకున్నానని చెప్పలేదా? అదే పెద్దమనిషి 2019లో అధికారంలోకి రాగానే రాజధానిని ఒక కులం వారి కోసమే కడుతున్నారని నిందలు వేయడమే కాకుండా మూడు రాజధానుల అంశాన్ని తెర మీదకు తెచ్చారు. అమరావతిని శ్మశానంతో, ఎడారితో పోల్చారు. భూములు ఇచ్చిన రైతులను అనేక విధాలుగా వేధించి అవమానాలకు గురిచేశారు. ఇప్పుడు రివర్ బేసిన్ అనే కొత్త రాగం అందుకున్నారు. అమరావతి విషయంలో ఆయన బాధ ఏమిటో తెలియదు. అమరావతి ప్రాంతంలో ఇప్పుడు ఒక్క కులానికి చెందిన వారే ఎక్కువగా ఉన్నారని అనుకుందాం. అక్కడ రాజధాని ఏర్పడితే ఇప్పుడు హైదరాబాద్‌లో వలె దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు ఉద్యోగాలు, వ్యాపారాలకోసం వచ్చి స్థిరపడిపోతారు. అప్పుడు భూమి పుత్రులు మైనారిటీలు అయిపోతారు. భూమి కూడా చేతులు మారుతుంది. ఒకప్పుడు హైదరాబాద్‌లో అధిక శాతం భూమి ముస్లింల ఆధీనంలో ఉండేది. హైదరాబాద్ విస్తరణతోపాటు భూమి కూడా చేతులు మారింది. ఇంకా చెప్పాలంటే, హైదరాబాద్‌లోని భూమి పుత్రులు అస్తిత్వం కోసం పోరాడాల్సిన పరిస్థితి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారే ధనికులయ్యారు. ముస్లింలు సంఖ్యాపరంగా గణనీయంగా ఉన్నప్పటికీ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిపోయారు. ఇప్పుడు హైదరాబాద్ అసలు సిసలైన కాస్మోపాలిటన్ నగరం. ఈ కారణంగానే హైదరాబాద్‌లో మత కలహాలు కూడా మటుమాయమయ్యాయి. హైదరాబాద్‌కు ఇప్పుడు ఉన్న విశిష్టత దక్షిణాదిన మరే నగరానికీ లేదు. అంతా సవ్యంగా సాగితే అమరావతి కూడా హైదరాబాద్ అంత కాకపోయినా ఒక పెద్ద నగరంగా అభివృద్ధి చెందుతుంది. అప్పుడు కులాల కుంపట్లు కూడా ఆరిపోతాయి. సంకుచిత భావజాలం కూడా నశిస్తుంది. బయటి ప్రాంతాల వారి సంఖ్య పెరిగే కొద్దీ స్థానికుల ఆధిపత్యం పోతుంది. జగన్ రెడ్డి ద్వేషించే ఆ కులం వారి ఆధిపత్యం కూడా పోతుంది. అభివృద్ధితో పాటు సామాజికంగా వచ్చే మార్పులు ఏమిటో జగన్ రెడ్డికి తెలియవా? అయినా ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇంత సంకుచితంగా ఎలా వ్యవహరించగలరన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉంటోంది. స్థానిక విలేకరులతో మాట్లాడిన తర్వాత జగన్ రెడ్డి జాతీయ మీడియా ప్రతినిధులతో ప్రత్యేకంగా ఆంగ్లంలో మాట్లాడారు. అంటే, తాను అమరావతిని రాజధానిగా వ్యతిరేకిస్తున్నానని ఢిల్లీ స్థాయిలో చెప్పాలన్నది ఆయన ఉద్దేశం. రివర్ బేసిన్‌లో రాజధాని నిర్మించకుండా అవసరమైతే సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని కూడా ఆయన అన్నారు. దీన్నిబట్టి అమరావతి నిర్మాణాన్ని ఏదో ఒక విధంగా అడ్డుకోవాలన్న కృతనిశ్చయంతో ఆయన ఉన్నట్టు అర్థమవుతోంది. అసూయా ద్వేషాలు ఎంతటి వారినైనా దహించి వేస్తాయి.

# కశ్మీర్ ఫైల్స్ : విజయమూ వివాదమూ

(పల్లె వెలుగు)




మేరాజూతా హై జపానీ, యే పత్లూన్ ఇంగ్లీస్తానీ, సిర్ పే లాల్ టోపీ రూసీ ఫిర్ బీ దిల్ హై హిందుస్తానీ' –బాలీవుడ్ సినిమా 'శ్రీ 420'లోని ఈ పాటలో జాతీయతా భావం ఉట్టిపడుతుంది. ఇటీవల గల్ఫ్ పర్యటనకు వచ్చిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ ఆబుధాబిలో తనను సన్మానించిన ప్రవాసులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆ పాట చరణాలను ఉటంకించడంలో ఆశ్చర్యమేముంది? 67 సంవత్సరాల క్రితం రాజ్‌కపూర్ నిర్మించి, నటించిన 'శ్రీ 420'లోని ఆ అజరామర పాటను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రస్తావించడాన్ని బట్టి, అది ఇప్పటికీ భారతీయుల హృదయాలలో ఎంతగా నిలిచిపోయిందో అర్థం చేసుకోవచ్చు. జాతీయ అభిమానాన్ని, సామాజిక ధర్మాన్ని ప్రబోధించే సినిమాలకు సహజంగానే ఆదరణ లభించడం కద్దు. ఉపకార్, సత్యం శివం సుందరం, బార్డర్ మొదలైన బాలీవుడ్ సినిమాలకు ప్రేక్షకాదరణతో పాటు ఆర్థిక విజయం కూడా లభించింది. ఇటీవలి దశాబ్దాలలో పాకిస్థాన్ ప్రేరిత ఉగ్రవాదం నేపథ్యంగా నిర్మించిన సందేశాత్మక సినిమాలూ విజయవంతమయ్యాయి. కశ్మీర్ లోయలో ఉగ్రవాద ఆరంభ దశలో విడుదలయిన 'కర్మ' (1986)కు ప్రజలు నీరాజనం పట్టారు. ఉగ్రవాదం ఊపు మీద ఉండగా ఒక ఇంజనీర్ అపహరణ ఉదంతంపై నిర్మించిన 'రోజా' (1992)నూ విశేషంగా ఆదరించారు. కర్మ, రోజా సినిమాల వీడియో క్యాసెట్లను గల్ఫ్ దేశాలలో బ్లాకులో విక్రయించి సంపాదించిన వారు ఉన్నారు! అదే విధంగా, ఫనా (2006) కూడ బాక్సాఫీసును బద్దలు కొట్టింది. ఉగ్రవాదుల అణిచివేత క్రమంలో భద్రతా బలగాల కారణంగా సర్వం కోల్పోయిన ఒక సామాన్య కుటుంబ గాథ ఇతివృత్తంగా, హృతిక్ రోషన్ నటించిన 'మిషన్ కశ్మీర్' (2000) కూడా జయకేతనం ఎగురవేసింది. మరి, కశ్మీర్ లోయలో ఉగ్రవాదంపై నిర్మించిన వివిధ సినిమాల విషయంలో లేని వివాదం ఇప్పుడు 'కశ్మీర్ ఫైల్స్'పై ఎందుకు తలెత్తుతోంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com